నల్లగొండ ప్రభాత వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 7, నవంబర్ 2023 | 16 పేజీలు




## జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు




9లో...

-డబ్బు, మద్యం సరఫరా, ఉచితాలపై పోలీస్, సర్వేలైన్స్ బృందాల ద్వారా నిఘా

-వీడియో కాన్ఫరెన్స్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్వి.కర్ణన్

# కీలకం కానున్న మహిళా ఓటర్లు



- మూడు నియోజకవర్గాల్లో అధికంగా మహిళ ఓటర్లు
- అభ్యర్థుల భవిష్యత్తును నిర్ణయించనున్న మహిళలు

ప్రభాతవార్త సూర్యాపేట : ఒక్కప్పుడు వంటింటికి పరిమితమైన మహిళలు నేటి సమాజంలో పురుషులతో సమానంగా వివిధ రంగాలల్లో పోటీపడుతున్నారు. పలు రంగాల్లో మహిళలే ఆధిక్యంలో ఉన్నారు. ఉద్యోగ, విద్య, రాజకీయ రంగాల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించిన తరువాత మహిళల ప్రాతినిధ్యం అధికమైంది. అందివచ్చిన అవకాశాలను వినియోగించుకుని విద్యలో రాణించి ఉద్యోగ అవకాశాలు పొందుతున్న మహిళలు చట్టసభలో కూడా పురుషులతో పాటు సమానంగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వార్డు సభ్యుడు మొదలుకుని దేశంలో అత్యున్నత పదవులైన రాష్ట్రపతి, ప్రధానమంత్రి పదవులు సహితం మహిళలు అధిరోహించిన సంగతి తెలిసిందే.

వివరాలు 2లో..



## భువనగిరి అప్పుడెట్లుండే.. ఇప్పుడెంత మారింది

కాంగ్రెస్‌కు ఓటే వేస్తే కష్టాలు కొనితెచ్చుకున్నట్లే : భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

బీబీనగర్, నవంబర్ 6 ప్రభాతవార్త : భువనగిరి నియోజకవర్గం 2014 ముందు ఎట్లుండే.. 2014 తర్వాత ఇప్పటి వరకు ఎట్ల మారిందో ప్రజలు గమనించాలని, తెలంగాణ అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నదని, కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లేనని భువనగిరి బిఆర్ఎస్ అభ్యర్థి, తాజా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని మహదేవపురం, రహీంఖాన్‌గూడెం, రుద్రవెల్లి, రాఘవాపురం, లక్ష్మీదేవిగూడెం, బట్టుగూడెం, చిన్నరావులపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

9లో..

# జత కట్టిన కాంగ్రెస్, సిపిఐ



### ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు

ప్రభాతవార్త సూర్యాపేట: కొద్ది రోజులుగా పొత్తు విషయమై కాంగ్రెస్, సిపిఐ అగ్ర నాయకులు జరిపిన చర్చలు సఫలీకృతమయ్యాయి. ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి ప్రయాణం చేయాలని నిర్ణయించుకున్నాయి. సోమవారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో సిపిఐ నాయకులతో చర్చలు జరిపారు. కాంగ్రెస్ సూచించిన అంశాలకు సిపిఐ నాయకులు ఒకే అనడంతో పొత్తు కుదిరింది. కొత్తగూడెం స్థానాన్ని సిపిఐకు కెటాయిస్తున్నట్లు, ఎన్నికల తరువాత రెండు ఎమ్మెల్సీ సీట్లు కూడా ఇస్తామని రేవంత్‌రెడ్డి సిపిఐ నాయకులకు హామీ ఇవ్వడంతో పొత్తు కుదిరింది.

2వ పేజీలో...

- ప్రత్యేక ఆహ్వానితులుగా అధికారులు
- ఆరు నెలలుగా మండల అధికారులు కనుసన్నల్లోనే నిర్మాణం
- షోకాజ్ నోటీసులు ఇచ్చినా ఫలితం శూన్యం
- డిఎల్‌పివో విచారణ జరిగినా చర్యలు లేకపోయే

# గృహ ప్రవేశానికి సిద్ధమైన అనుమతిలేని ఇల్లు



మునుగోడు నవంబర్ 6 ప్రభాతవార్త : అన్ని హంగులతో నూతన గృహ ప్రవేశానికి అక్రమ ఇంటి నిర్మాణం సిద్ధమైంది. ఆరు నెలలుగా మండల అధికారుల కనుసన్నలలోనే ఇల్లు నిర్మాణం పూర్తి గావించి విషయం మండలంలోని ప్రజలకు చర్చనీయాంశంగా మారింది. వివరాలలోకి వెళితే మండలంలోని చీకటి మామిడి పంచాయితీ రెవిన్యూ పరిధిలో సర్వేనెం.245లోని ప్రభుత్వ భూమిపై కొంత మంది ప్రభుత్వ అధికారులు కన్నేసి కబ్జా చేసి ఇంటి నిర్మాణం జరుపుతున్న విషయంపై గ్రామస్థులు పంచాయితీ కార్యదర్శిని వివరణ అడగ్గా ఈ ఇంటి నిర్మాణానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని చెప్పినట్లు తెలిసింది.

2వ పేజీలో...

## 12.5 లక్షల విలువగల గంజాయి సీజ్

జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే



సూర్యాపేట, నవంబర్ 6, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ఆంధ్ర బార్డర్ రామాపురం చెక్ పోస్టు వద్ద పోలీస్ వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా 5వ తేదీ తెల్లవారు జామున విజయవాడ వైపుగా వస్తున్న వైజాగ్‌కు చెందిన ట్రావెలింగ్ బస్‌ను తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో అనుమానస్పదంగా ఉన్న ట్రావెలింగ్ బ్యాగ్స్‌ను గుర్తించి వాటిని తనిఖీ చేయగా అందులో 12.5 లక్షల విలువ గల 50 కేజీ గంజాయి గుర్తించి సీజ్ చేయడం జరిగింది.

2వ పేజీలో...

# కీలకం కానున్న మహిళా ఓటర్లు

మొదటి పేజీ తరువాయి

సముచిత స్థానం కల్పిస్తుండటంతో అవకాశాలను ఉపయోగించుకుని వివిధ రంగాలల్లో రాణిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈసారి శాసనసభ ఎన్నికల్లో కూడా మహిళ ఓటర్లు కీలకం కానున్నారు. వివిధ పార్టీల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థుల భవితవ్యం నిర్ణయించడంలో మహిళ ఓటర్లు కీలకపాత్ర పోషించనున్నారు. అభ్యర్థుల గెలుపు, ఓటములపై మహిళలు ప్రభావం చూపనున్నారు. సూర్యాపేట జిల్లాలో కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాలు ఉన్నాయి. మూడు నియోజకవర్గాల్లో మహిళ ఓటర్లు అధికంగా ఉన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో పురుష ఓటర్లు 1,15,638 ఉండగా, మహిళ ఓటర్లు 1,19,576మంది ఉన్నారు. థర్డ్‌జెండర్ 17మంది ఉండగా మొత్తంగా నియోజకవర్గంలో 2,35,231మంది ఓటర్లు ఉన్నారు. దీంతో మహిళ ఓటర్లు ఎన్నికల్లో కీలకం కానున్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పురుష ఓటర్లు 1,18,664మంది, మహిళ ఓటర్లు 1,24,030మంది, థర్డ్ జెండర్ 17మంది ఓటర్లు ఉండగా మొత్తంగా నియోజకవర్గంలో 2,42,711మంది ఓటర్లు ఉన్నారు. కోదాడ నియోజకవర్గంలో పురుష ఓటర్లు 1,16,257మంది ఉండగా, మహిళ ఓటర్లు 1,21,017మంది ఉన్నారు. థర్డ్ జెండర్ 15మంది ఉండగా మొత్తంగా నియోజకవర్గంలో 2,37,289మంది ఓటర్లు ఉన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో పురుష ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. 1,24,836మంది పురుషులు ఉండగా, మహిళ ఓటర్లు 1,23,722మంది ఉనా న్నరు. థర్డ్ జెండర్ 8మంది ఉండగా మొత్తంగా నియోజకవర్గంలో 2,48,566మంది ఓటర్లు ఉన్నారు. వివిధ పార్ ్టల నుండి పోటీ చేసే అభ్యర్థులు మహిళ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. అభ్యర్థుల గెలుపు, ఓటములను నిర్ణయించే స్థాయిలో మహిళలు ఉండటంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కూడా ప్రకటించిన మెనిఫెస్టోలో మహిళ సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ ఇప్పటికే మహిళలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తునే మరోవైపు మెనిఫెస్టోలోని అంశాలను ఇంటింటికి తెలియపర్చుతున్నారు. కళ్యాణలక్ష్మి, కెసిఆర్‌కిట్, ఒంటరి మహిళ పెన్షన్, గృహలక్ష్మి తదితర పథకాలను ప్రచారం చేస్తూ మహిళ ఓటర్లను ఆకర్షిస్తున్నారు. బిఆర్ఎస్ ప్రకటించిన మెనిఫెస్టోలో కూడా మహిళలకు ప్రాధాన్యత ఇచ్చారు. అర్హులైన మహిళలకు రూ.3వేల జీవనభృతి, రూ.400లకు గ్యాస్ సిలిండర్, మహిళ సమాఖ్యలకు పక్కా భవనాల నిరా ్మణం తదితర హామీలను బిఆర్ఎస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ కూడా ఆరు గ్యారెంటీలను విస్తృతంగా ప్రచారం చేస్తూ మహిళ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఓట్లు వేసి గెలిపిస్తే అధికారంలోకి రాగానే మెనిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ అభ్యర్థులు ఇంటింటి తిరుగుతూ తెలియపరు ్చతున్నారు. ఏది ఏమైనప్పటికి ఈసారి ఎన్నికల్లో మహిళ ఓటర్లు ప్రధాన భూమిక వహించనున్నారు.

# జత కట్టిన కాంగ్రెస్, సిపిఐ

మొదటటి పేజీ తరువాయి

ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తామని సిపిఐ నాయకులు ప్రకటించారు. ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ఓడించడమే లక్ష్యంగా ఇరుపార్టీల నాయకులు పనిచేయాలని నిర్ణయించుకున్నారు. రెండు పార్టీల్లోని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అభ్యర్థుల గెలుపుకు బాటలు వేయాలని నిర్ణయించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని తీర్మానించినట్లు సిపిఐ నాయకులు స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సిపిఐ ప్రాబల్యం ఉన్న నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రయోజనం కలగనుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మునుగోడు, దేవరకొండ తదితర నియోజకవర్గాల్లో కొంత సిపిఐ అధిక్యత కలిగి ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, సిపిఐ మధ్య పొత్తు కుదరడంతో వివిధ పార్టీ అభ్యర్థుల మధ్య గట్టీపోటీ నెలకొనే అవకాశాలు ఉన్నాయి. సిపిఎంతో కూడా కాంగ్రెస్ నాయకులు చర్చలు కొనసాగిస్తున్నారు. సదరు చర్చలు విజయవంతం అయితే కాంగ్రెస్‌కు మరింత ప్రయోజనం కలగనుంది.

# 12.5 లక్షల విలువగల గంజాయి సీజ్

మొదటి పేజీ తరువాయి

మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద 30 వేల నగదు, 3 సెల్ ఫోన్స్ స్వాదీనం చేసుకుని కోదాడ రూరల్ పీఎస్ నందు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు అని కేసు వివరాలను జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం నందు ఎస్పీ రాహుల్‌హెగ్డే వివరాలు తెలిపారు. జిల్లాలోని కోదాడ పోలీస్ స్టేషన్ పరిదిలో వాహన తనిఖీలు రామాపురం అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద చేపట్టిన సందర్భంలో ఆంధ్రా నుంచి హైదరాబాద్ వెళ్తున్న ప్రైవేట్ బస్సు నెంబర్ పీవై 04 ఏ 2544లో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న పురుషుడు ఇద్దరు మహిళలను అదుపులకు తీసుకొని విచారించడం జరిగిందని తెలిపారు. చంద్రశేఖర్ వర్మ, అదే ప్రాంతానికి చెందిన గృహిణులు శైల ప్రదీప్ దండకర్, సారిక విలాస్ మోహితె లను అరెస్టు చేశామని చెప్పారు. వారి వద్ద నుండి మొత్తం 50 కేజీల గంజాయి 30 వేల రూపాయల నగదు మూడు మొబైల్ ఫోన్లను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ నెల మూడో తేదీన చంద్రశేఖర్ వర్మ సారిక విలాస్‌లలు మహారాష్ట్ర నుండి రైలులో విశాఖపట్నం వెళ్లి శివారు ప్రాంతాల్లో గంజాయి అమ్ముతున్న వారి నుంచి 50 కేజీల గంజాయిని లక్ష రూపాయలకు కొని 12 ప్యాకులుగా చేయించి నాగులు లగేజ్‌ల బ్యాగులలో సర్దుకుని విశాఖపట్నం నుండి బిఎంసీసీ ట్రావెల్స్ బస్సులో హైదరాబాద్ వెళ్లి అక్కడ నుండి మహారాష్ట్రకు వెళ్లి ఎక్కువ దరకు గంజాయిని అమ్ముకొని లాభపడాలనే ఉద్దేశంతో ఈ చర్యకు ఉపకమించారిన అయితే రామాపురం క్రాస్ రోడ్‌లో నలబండగూడెం వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం జరిగింది అని ఎస్పీ తెలిపారు. అక్రమ రవాణా దారులను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన కోదాడ డీఎస్‌పీ బి. ప్రకాష్ సీఐడీ రామకృష్ణారెడ్డి రూరల్, ఎస్ఐ సాయి ప్రశాంత్, హెడ్ కానిస్టేబుల్ ఎస్కే అబ్దుల్ సమద్ ఎస్పీ అభినందించారు.

# యువకుడు అదృశ్యం



**చింతలపాలెం నవంబర్ 6 ప్రభాతవార్త :** ఇంటి నుండి పశువులకోసం వెళ్లి యువకుడు అదృశ ్యమైన సంఘటన మండల పరిదిలోని వెల ్లటూరు గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వెల్లటూరు గ్రామానికి చెందిన కీర్తి గోపి తండ్రి పాపయ్య ఈనెల 5వ తేది ఆదివారం పశువుల దగ ్గరకువెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో వాళ్ల అన్నయ్య కీర్తి అశోక్ సోమవారం చింతలపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసు విషయమై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. తప్పిపోయిన వ్యక్తికి మానసికంగా ఆరోగ్యం సరిగా లేదని, చింతలపాలెం పోలీస్‌స్టేషన్ నెంబర్ 8712686047కు సమాచారం ఇవ్వగలరని తెలిపారు.

# గృహ ప్రవేశానికి సిద్ధమైన అనుమతిలేని ఇల్లు

మొదటి పేజీ తరువాయి

ఆర్అండ్ ప్రధాన రహదారికి ఆనుకొని కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ ప్రభాతవార్త పత్రికలో కథనాలు రాగా స్పందించిన పంచాయితీ అధికారి పంచాయితీరాజ్ చట్టం 2018 ప్రకారం మూడు పర్యాయాలు ఇంటి నిర్మాణం ఆపివేయాలని నోటీసులు ఇచ్చినా లెక్కచేయకుండా ఇంటి నిర్మాణం పనులు మళీ ్లమొదలు పెట్టారు. గ్రామస్థులు ఈ విషయమై వివిధ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా అనుమతులు లేని ఇంటి నిర్మాణాన్ని కూలి ్చవేయాలంటూ షోకాజ్ నోటీసులను పంపించారు. అయితే ఇక్కడ ఉన్న కొంత మంది మండల అధికారుల అండదండలతోనే ఈ ఇంటి నిర్మాణం యధేచ్చగా కొనసాగుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సదరు గృహ యజమాని తన ఇంటి గృహ ప్రవేశానికి సహకరించిన మండల పంచాయితీ అధికారులు, విద్యుత్ అధికారులను ప్రతే ్యక ఆహ్వానితులుగా ఆహ్వానప త్రంలో పేర్కొనడం గమనార్హం. నాకు మంత్రి, పెద్దస్థాయి అధికారుల అండదండలున్నాయని ఎవరు ఏంచేయలేరని ఇంటి యజమాని బాహాటంగా పేర్కొనడం ఇక్కడి ప్రజలు చెప్పడం జరుగుతుంది. ఇప్పటికైనా అక్రమ నిర్మాణం విషయంలో చర ్యలు తీసు కోవాలని పలువురు కోరుతున్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాదిగలకు విలువ లేదు : మందకృష్ణ మాదిగ





**చింతపల్లి ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాదిగలకు విలువ లేదని, కేసీఆర్ మాదిగల పట్ల చిన్నచూపు చూస్తున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. సోమవారం చింతపల్లి మండలం వింజమూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంఒల ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ పోతం సహదేవుడు అధ్యక్షతన మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయడానికి నియోజకవర్గ సన్నాహక సద్దస్సు ను నిర్వహించారు. తోలుత చింతపల్లి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, భారీ ర్యాలీతో వింజమూర్ గ్రామంలోని సభ ప్రాంగణానికి తరలివెళ్లారు. అనంతరం వింజమూరు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి, బాబు జగ్ జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాల వేసి, సభను ఉద్దేశించి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాదిగలకు విలువ లేదని, కేసీఆర్ ప్రభుత్వం తీరుపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం మాదిగలను చిన్న చూపు చూస్తున్నదని ఆరోపించారు. కేసీఆర్ నిండు సభలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని ధ్వజమెత్తారు. ఎమ్మార్పీఎస్ కార్యకర్తే భారతి మాదిగ, హైదరాబాద్ కలెక్టరేట్ కార్యాలయం ముందు చనిపోయి 10 నెలలు అయిందని, ఇప్పటి వరకు ఆమె కుటుంబానికి ఇస్తానన్న రూ.25లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకుపోతా అన్నారని, 10 నెలలు కావొస్తున్నా ఇప్పటి వరకూ ఊసే లేదన్నారు. కేసీఆర్ మాటల మనిషి, చేతల మనిషి కాదన్నారు. సామాజిక వర్గాల కోణంలో కేసీఆర్ ఇచ్చిన ఏ హామీ నెరవేరలేదని మందకృష్ణ మాదిగ అన్నారు. పారిశుద్ధ్య కార్మికులను రెగ్యులర్ చేయాలని, మాదిగలు చేసే కులవృత్తుల్లో లెదర్ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ఏం చేయలేదన్నారు. చెప్పులు కుట్టే కార్మికులకు పింఛన్ ఇచ్చారా? డప్పులు కొట్టే కారేఇ్మకులకు పింఛన్ ఇచ్చారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అవమానకరంగా భర్తరఫ్ చేసింది ఒక్క మాదిగ సామాజికవర్గానికి చెందిన రాజయ్యనే అన్నారు. రామగుండం మేయర్ మాదిగ కాబట్టే కావాలని అతడిపై అవిశ్వాసం పెట్టారని, మాదిగ సామాజిగ వర్గానికి స్థలం లేదని, భవనం లేదని, మాదిగ వర్గంపై వివక్ష చూపెడుతున్నారని మందకృష్ణ విమర్శించారు. దళితులకు మూడెకరాల భూమి ఎక్కడ ఇచ్చారని ప్రశ్నించారు. మంత్రివర్గంలో మాదిగలకు నిజమైన ప్రాతినిధ్యం లేదన్నారు. బీఆర్ఎస్‌లో ఉన్న 16 మంది దళిత ఎమ్మెల్యేల్లో ఏ ఒక్కరికి మంత్రి పదవి ఇవ్వలేదని, దళితులకు ఒక శాతం కూడా భూ పంపిణీ జరగలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్ ఇచ్చారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ మేనిఫోస్టుకు విలువ లేదని, కేసీఆర్ ప్రభుత్వంఒల మహిళలకు స్థానం లేకుండా చేశారని మందకృష్ణ మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో మహిళలు పోరాడారని, వారిని ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. తెలంగాణ మహిళలకు అవమానం మిగిలిందని, గౌరవం దక్కలేదని బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను తీవ్రంగా దుయ్యబ ట్టారు. నవంబర్ 11న మాదిగల విశ్వరూప మహాసభ హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే సభకు ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిధిగా విచ్చేస్తున్నారని, గ్రామ, గ్రామాన మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అడెపు నాగర్జున మాదిగ, ఎంఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జ్ మారుపాక గోపాల్, చింతపల్లి మండల ఇంచార్జ్ సందే మేసు, సీనియర్ నాయకులు, వింజమూర్ కృష్ణ మాదిగ, మాసని పెద్దయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు, ఏర్పుల డవలయ్య, పోలయ్య,ఎంఈఎఫ్ జిల్లా నాయకులు అరేకంటి యాద య్య,గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్...

**-బాలాజీనగర్‌తండా గ్రామం నుండి 60మంది కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక**

**-ఎమ్మెల్యే అభ్యర్థి రవిందర్‌కుమార్‌ను అత్యధిక మోజార్టీతో గెలిపించాలి**

**-ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి**

*పెద్దఅడిశర్లపల్లి,నవంబర్06,ప్రభాతవార్త:*

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమ ంత్రి కేసీఆర్ చేసు_్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటామని ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,పిఏసీఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి అన్నారు.సోమవారంనాడు మండలంలోని బాలాజీనగం తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన 60మంది కుటుంబాలు ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యల్గూరి వల్లపురెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవిందర్‌కుమార్ గెలుపు కోసం మండలంలోని ప్రతి కార్యకర్త ఒక సైనికుల్లా పని చేయాలని,బీఆర్ఎస్‌పార్టీ మేనిఫెస్టోను మండలంలోని ప్రతి గడప గడపకు



తీసుకవెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి రవిందర్‌కుమార్ గెలుపుకోస ం కృషి చేయాలని కార్యకర్తలకు వారు పిలుపు నిచ్చారు, నియోజకవర్గంలోని అన్ని మండలాల కంటే పిఏపల్లి మండలంలో ఎమ్మెల్యేకు భారీ మోజార్టిని అందించాలని కార్యకర్తలకు సూచించారు, కావున ప్రతి కార్యకర్త,ముఖ్య నాయకులందరు అహోర్నిశలు పార్టీ కోసం కష్టపడాలని కోరారు, దేవరకొండ ఖిల్లా మీద,పిఏపల్లి మండలంలో గూలాబీ జెండాను మళ్లీ ఎగరవేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నర్సింహ్మా, కోదండపురం ఆలయకమిటి సభ్యులు ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోటకూరి పరమేష్, సీనియర్ నాయకులు ముత్యంరావు, పిఏసీఎస్ డైరెక్టర్ తేరా మణీపాల్‌రెడ్డి,పాల్వాయి రంగారెడ్డి, స్థానిక సర్పంచ్ మేగావత్ పార్వతివెంకన్న,ఎంపీటీసీ ఫోరం మండల అద్యక్షులు మేగావత్ బన్సిలాల్,మాజీ ఎంపిటీసీ కర్నాటి రవికుమార్, బాసునాయక్, లక్ష్మణ్‌నాయక్, కస్నునాయక్, ధర్మానాయక్, బోడ్యినాయక్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్‌కు రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, నారాయణపురం ఎంపిపి ఉమాదేవిల రాజీనామా

*చౌటుప్పల్/సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 6 ప్రభాతవార్త*

మునుగోడు తాజా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మొండి వైఖరిని నిరసిస్తూ తాము రాజీనామా చేస్తున్నట్లు మున్సిపల్ చాంబర ్స చైర్మన్, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. సోమవారం బిఆర్ఎస్ అసమ్మతి నేతలు మునుగోడు జెడ్పీటిసి నారబోయిన స్వరూపారాణి రవి నివాసంలో మునుగోడులోని అసమ్మతి నేతలు నాంపల్లి జెడ్పీటిసి ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, మునుగోడు జెడ్పీటిసి నారబోయిన స్వరూపారాణి రవి, నారాయణపురం ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, నాంపల్లి వైస్ ఎంపిపి పానుగంటి రజని వెంకన్నగౌడ్ తదితరులతో సమావేశమై మూకుమ్మడిగా బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఉప ఎన్నికల ముందు



తమతో పాటు తోటి ప్రజా ప్రతినిధులపై ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ తమపై తీవ్రమైన ఒత్తిడి తీసుకువచ్చాడన్నారు. ఉప ఎన్నికల తర్వాత గెలుపొందిన తర్వాత నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులపై అవిశ్వాస తీర్మాణాలు పెట్టించిన దుర్మార్గుడు కూసుకుంట్ల అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 2023 ఎన్నికల్లో కూసుకుంట్లకు డిపాజిట్ రాకుండా చేయడమే తమ లక్ష్యమన్నారు. సొంత పార్టీలోనే ప్రతిపక్ష పార్టీలో ఉన్నట్లుగా అనిపించిందని, అందుకే రాజీనామా చేసినట్లు తెలిపారు.

# ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా గోవిందరాజు


*చౌటుప్పల్, నవంబర్ 6 ప్రభాతవార్త*



చౌటుప్పల్ పట్టణ ముదిరాజ్ సంఘం ఎన్నికలను సోమవారం బొబ్బిళ్ల శ్రీరాములు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా అన్నమోని గోవిందరాజు, గౌరవ అధ్యక్షునిగా పల్చం రాములు, గౌరవ సలహాదారులుగా దేశగాని సత్య నారాయణ, పాశం వెంకయ్య, ఎలమోని శ్రీనివాస్, బొబ్బిళ్ల రాములు, బుంగపట్ల కృష్ణ, ఉపాధ్యక్షులుగా బొబ్బిళ్ల కాలేశ్వర్, గొడుగు శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు. కాగా ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు అన్నెమోని రాములు సంతాప సభను నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి కేసీఆర్ బరోసా పథకాలపై విస్తృత ప్రచారం

*చౌటుప్పల్, నవంబర్ 6 ప్రభాతవార్త*



దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సిఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాడని, మరోసారి మునుగోడులో బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం పాటుడపలాని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 32వ బూత్ కమిటీతో కలిసి ఆయన సోమవారం ఇంటింటికి తిరుగుతూ కేసీఆర్ సంక్షేమ పథకాలను వివరించారు. పట్టణంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో చింతల మహిపాల్‌రెడ్డి, కాలేట్ల నాగరాజు, ఎండి.అఫీజ్, అమర్, అబ్బాస్, ఇస్మాయిల్, ఈశ్వర్ తదితరులున్నారు.

# కేసిఆర్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత : టిడిపి

*సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 6 ప్రభాతవార్త*

రాష్ట్రంలో కేసిఆర్ సర్కార్‌పై సామాన్య ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఉందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి అయిలయ్య యాదవ్ అన్నారు. నారాయణపురంలో టిడిపి మండల పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సైతం అమలు చేయలేదన్నారు. రాచకొండలో భూ సమస్యలు పరిష్కరించడంలో, పోడు భూముల పట్టాలు ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహారించిందన్నారు. లక్ష రుణమాఫీ చేయడంలో సైతం రైతులను మోసగించిందన్నారు. విద్యా, ఉద్యోగం, ఉపాధి కల్పించడంలో సైతం మొండి చెయ్యి చూపిందన్నారు. ఈ సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు నెట్టు శ్రీకాంత్, ఏర్పుల సుదర్శన్, గోసుకొండ వెంకటేశం, ముత్యాల విజయ్‌కుమార్, కొలను వేణుగోపాల్‌రెడ్డి, ముద్దం శ్రీనివాస్, వలిగొండ మాధవ్, జంగయ్య, సామ రాంరెడ్డి, మురలి, జయేందర్ తదితరులున్నారు.



# రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు అక్షయ విద్యార్థి ఎంపిక

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 6:*



ఈనెల 1వ తేదీన నల్లగొండలో 67వ రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ స్కూల్ గేమ్స్ నల్లగొండ జిల్లా స్థాయి అండర్-17విభాగంలో సెలక్షన్స్‌లో హాలియా మున్సిపాలిటీలోని అక్షయ పాఠశాలకు చెందిన బి.పవన్ 10వ తరగతి అత్యుత్తమ ప్రతిభను కనబరిచి నల్లగొండ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల యజమాన్యం తెలిపారు. ఖమ్మంలో జరిగే 67వ రాష్ట్ర స్థాఇ నెట బాల్ స్కూల్ గేమ్స్‌కు నల్లగొండ జిల్లా నుండి పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ షేక్ వహీద్, డైరెక్టర్ బిక్షపతి,, ప్రిన్సిపాల్ సెబాస్టియన్, పీఈటీ మంగ్యానాయక్‌లు, ఉపాధ్యాయులు అభినందించారు.

# బిజెపి గెలుపుతోనే మునుగోడు అభివృద్ధి : చలమల్ల

*చౌటుప్పల్, నవంబర్ 6 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయ శక్తిగా బిజెపి ఎదుగుతుందని ఆ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని తాళ్లసింగారం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ మోడీ సంక్షేమ పథకాలను వివరించారు. తనకు అవకాశం కల్పిస్తే మునుగోడును మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామనగోని శంకర్, దూడల భిక్షం, భిక్షమాచారి, పోలోజు శ్రీధర్‌బాబు, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, బడుగు కృష్ణ తదితరులున్నారు.

# బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా గణం నర్సింహా

*సంస్థానారాయణపురం, నవంబర్ 6 ప్రభాతవార్త*



బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నారాయణపురం మండలం కొత్తగూడెంకు చెందిన గణం నర్సింహా కురుమను నియమిస్తూ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ నియమాక పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్‌కు, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు కనకాల శ్యామ్, కుల్కచర్ల శ్రీనివాస్‌లకు ధన్యవాదాలు తెలిపారు. నిత్యం బిసిలకు అందుబాటులో ఉంటూ వారి సంక్షేమానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

# ఈనెల 11న మాదిగల విశ్వరూప మహాసభకు లక్షలాదిగా తరలిరండి

*మునగాల (ప్రభాతవార్త):*

29 సంవత్సరాల మాదిగ, మాదిగ ఉపకులాల సుదీర్ఘ ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడానికి మహాజననేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈనెల 11న హైదరాబాద్(పరేడ్ గ్రౌండ్)లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు పెద్ద ఎత్తున మాదిగలను సన్నద్ధం చేసే క్రమంలో సోమవారం మునగాల మండలం రేపాల గ్రామం మాదిగవాడలో ప్రచారం చేసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి ఏపూరి రాజు మాదిగ మాట్లాడుతూ.. హైదరాబాదులో జరిగే విశ్వరూప మహాసభకు ఈ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా విచ్చేసి వర్గీకరణపై స్పష్టమైన వైఖరిని తెలియజేస్తారని, కాబట్టి మన గ్రామం, మండలం, నియోజకవర్గంలో ఉన్న మాదిగ యువత, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, గ్రామ పెద్దలు, పెద్ద ఎత్తున సభలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగ సమైక్య జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పీ జిల్లా నాయకులు కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎంఎస్పి మునగాల మండల ఇన్చార్జి లంజపల్లి శ్రీను మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు, వెంకటేశ్వర్లు, చిర్ర వెంకన్న, ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# తరుగు పేరిట రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దు

*కోదాడ రూరల్ (ప్రభాతవార్త):*



తేమ, తరుగు పేరిట మిల్లుల యజమానులు రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని అఖిలపక్ష రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ఆధ్వర్యంలో మిల్లర్స్ అసోసియేషన్ కార్యవర్గానికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఖరీఫ్ సీజన్లో వరి కోతలు ప్రారంభమైన సందర్భంగా ధాన్యాన్ని మిల్లులకు తరలించే రైతులకు తేమ, తరుగు వేబ్రిడ్జి ఇతర కారణాలతో 5కేజీల వరకు తరుగు తీస్తున్నందున రైతులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. 75కేజీల ధాన్యం బస్తాకు ఖాళీ బస్తా తూకం ఒక కేజీ మాత్రమే తీయాలిజ అదేవిధంగా బోరాలలో తెచ్చే ధాన్యంనకు ఎటు వంటి తరుగు లేకుండా క్వింటాల చొప్పున రైతులకు లెక్క కట్టించడం తోపాటు వేబ్రిడ్జి మోసాల్లో కూడా రైతులు నష్ట పోతున్నారని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో ఖమ్మం రోడ్డులో, కోమరబండ రోడ్డులో వేబ్రిడ్జిని ఏర్పాటుచేసి పూర్తి పారదర్శకంగా రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష రైతు సంఘం నాయకులు దొడ్డ, వెంకటయ్య, మెదరమెట్ల వెంకటేశ్వర్లు, ముత్యాలు, ఉదయగిరి, నరసింహారావు, బద్దం వెంకటరెడ్డి, నాగభద్రం, నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి

*కోదాడ రూరల్ (ప్రభాతవార్త):*

కోదాడ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నిక ప్రజాస్వామ్య విలువలతో జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణను పర్యావరణ పరిరక్షణ ఉద్యమకారుడు కొల్లు లక్ష్మి నారాయణ కోరారు. సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి ఆయన వినతి పత్రం అందించారు. డబ్బు, మద్యం, తాయిలాలతో ఓటర్లను మభ్య పెట్టె అభ్యర్థులను, నాయకులను, అనుచరులపై నిరంతరం నిఘా పెట్టాలని, ఎన్నికల నిబంధనలను ఉల్లఘించిన వారిపై నిరంతరం నిఘా పెట్టాలని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆయనకు మొక్కను బహుకరించారు. ప్రజాస్వామ్య విలువలతో తమ ఓటును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యత ఓటర్లదేనని తెలిపారు.



# బీఆర్ఎస్ అభ్యర్థి మల్లయ్య యాదవ్ గెలుపును కాంక్షిస్తూ ప్రచారం

*మునగాల (ప్రభాతవార్త):*




మునగాల మండలం ఆకుపాముల గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపు కోరుతూ సోమవారం తిరుపతమ్మ తల్లి దేవాలయం బరాఖత్ గూడెం గ్రామం నందు పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేసగాని వెంకటేశ్వర్లు, సర్పంచ్ పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి రామిరెడ్డి, గ్రామశాఖ కేసగాని నాగేశ్వర్రావు, ఎంపీటీసీ చింతల శ్రీనివాస్, ఉపసర్పంచ్ కోరుట్ల సైదులు, గ్రామ యూత్ అధ్యక్షులు వీరు, వెంకట నారాయణ, రషీద్, లక్ష్మినారాయణ, మట్టయ్య, రుక్మయ్య, శ్రీను, వినోద్, ముత్తయ్య, మణికంఠ, సతీష్, రాంబాబు, నర్సింగ్‌రావు, చారి, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌ను నమ్మి మోసపోవద్దు: మాజీ సీఎల్పీ నేత జానా, కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్

*హాలియా, (ప్రభాతవార్త). నవంబర్ 6:*

ప్రజలు బీఆర్ఎస్ పార్టీని నమ్మి మోసపోవద్దని మాజీ సీఎల్పీ నేతకుందూరు జానారెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి అధ్వర్యంలో శ్రీనాథపురం గ్రామానికి చెందిన ఎంపీటీసీ కొండా రమేష్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరగ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా చింతగూడెం గ్రామానికి చెందిన 50 కుటుంబాలు బైరెడ్డి కోటిరెడ్డి అధ్వర్యంలో, గుర్రంపోడు మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన సుమారు 70 కుటుంబాలు కాంగ్రెస్ ప్లాని వీడి బీఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు కుందూరు రాజేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, మల్‌రెడ్డి భానుచందర్‌రెడ్డి, నకిరేకంటి సైదులుమాదిగ, బిల్లకంటి మహేష్, కాలం శేఖర్‌రెడ్డి, కొండా ఏడుకొండలు, కాలం కృష్ణారెడ్డి, పందుల సత్యనారాయణ, సాజిద్, బుసిరెడ్డి మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలి

*నడిగూడెం, నవంబర్ 6 (ప్రభాతవార్త):*



కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కార్యకర్తలంతా కృషి చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుతుకూరి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానికంగా జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. వల్లాపురం గ్రామంలో కూడా కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బడేటి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి గుండు శ్రీనివాస్, కరివిరాల సర్పంచ్ నీలిమగాంధీ, కాంగ్రెస్ నాయకులు సుధీర్, శ్రీనివాస్, రమేష్‌ప్రసాద్, నాగరాజు, గడ్డం మల్లేష్, మొక్క భిక్షపతి, పగడాల ప్రభాకర్‌రెడ్డి, సతీష్, కిన్నెర నాగయ్య, కళింగరెడ్డి, నర్సిరెడ్డి, వల్లపు శ్రీను, గుండు విజయరామరావు, సురేందర్‌రెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, గురునాథం, వెంకటరామిరెడ్డి, యుగేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

*నడిగూడెం, నవంబర్ 6 (ప్రభాతవార్త):*



కోదాడ బిఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని రత్నావరం గ్రామంలో సోమవారం బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిపి యాతాకుల జ్యోతిమధుబాబు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. అందరూ ఐక్యంగా పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కృష్ణమూర్తి, వీరగోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా రైతు సమన్వయ కమిటీ డైరెక్టర్ కృష్ణయ్య

*అనంతగిరి, (ప్రభాతవార్త):*

అనంతగిరి మండలం అనంతగిరి గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ ప్రముఖ బిసి నాయకుడు, జిల్లా రైతు సమన్వయ కమిటీ డైరెక్టర్ ఈదుల కృష్ణయ్య యాదవ్ సోమవారం ఎంపి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతి రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ సభ్యులు చింతకుంట్ల లక్ష్మినారాయణ రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు వంగవీటి రామారావు, అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, కొండపల్లి వాసు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, మందూరి వెంకటేశ్వరరావు, ముత్తినేని కోటేశ్వరరావు, వెంపటి వెంకటేశ్వరరావు, సత్యనారాయణ రెడ్డి, బడేటి వెంకన్న, రామినేని శ్రీను, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలు నాయక్ గెలుపుకు అహర్నిశలు శ్రమిస్తాం

-ముచ్చర్ల యాదగిరి

చింతపల్లి ప్రభాతవార్త:



దేవరకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ విజయం కోసం అహర్నిశలు శ్రమిస్తాం అని కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధికార ప్రతినిధి, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి అన్నారు. పీప పల్లి మండలం కోదండపురంలోని శ్రీ గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద బాలు నాయక్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రచారానికి చింతపల్లి మండల కేంద్రం నుండి ముచ్చర్ల యాదగిరి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీగా బయలుదేరి వెళ్లారు. బాలు నాయక్ విజయం కోసం రాత్రింబవలు నిద్రాహారాలు మాని అయినా శ్రమిస్తామని, దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరడమే మా లక్ష్యం అన్నారు. వారి వెంట ఎంపీపీ కొండూరు పవన్ కుమార్, వైస్ ఎంపీపీ యాది గౌడ్, ఉప సర్పంచ్ సలీం, ఎంపీటీసీ సదానందం, నెల్వలపల్లి ఉపసర్పంచ్ వినోద్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు గోవింద్ రవి, కాసారపు శ్రీను, కొప్పుల శ్రీను, గజ్జల మల్లారెడ్డి, గూడెల్లి కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన 70 కుటుంబాలు

నార్కట్‌పల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త



నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మద్దతుగా ఉంటామని హామీ ఇస్తూ సోమవారం పట్టణ కేంద్రానికి చెందిన ఏకలవ్య (ఎరకల ) సంఘం నుండి 70 కుటుంబాలు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.వీరికి పార్టీ కండువాలను కప్పి ఆయన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి,ఏకలవ్య సంఘం సభ్యులు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టెండర్ కమ్ బహిరంగ వేలం

నార్కట్‌పల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్ణీత కాలపరిమితితో వివిధ హెచ్-1, ఎల్-1 వేలం హక్కులను దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి పర్యవేక్షణలో ఈ నెల 22 వ తేదీన బహిరంగ వేలం అనంతరం సీల్డు టెండర్లు నిర్వహించబడునని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.వేలంపాటలో భాగంగా శానిటేషన్ సామాగ్రి సప్లయి చేయు హక్కు, టోల్ గేట్లు నిర్వహణ, టాయిలెట్ బ్లాకు నిర్వహణ, క్యారీబ్యాగుల విక్రయం, నందిసర్కిల్ షాపులు 2,3,4,6ల కిరాయి హక్కులు, గట్టుపైన కిరాణా సామాగ్రి విక్రయించు హక్కు, కూల్ డ్రింక్స్ విక్రయించు హక్కు వంటి వివిధ హక్కులకు సంబంధించి ఆసక్తి గల పాటదారులు మరిన్ని వివరాలకు దేవాలయ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.మరిన్ని వివరాలకు చరవాణి 910023701, 9491000701ల పై సంప్రదించాలని కోరారు.

## కోలాటం బృందానికి ఆర్థిక ప్రోత్సాహకం

నార్కట్‌పల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని చెర్వుగట్టు గ్రామానికి చెందిన మహిళలు నూతనంగా కోలాటం నేర్చుకున్నారు.వారి ప్రదర్శనలకు ప్రోత్సాహకంగా ఉండేందుకు గాను వారి బృందానికి కాంగ్రెస్ పార్టీ తరఫున రూ.20,000 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఆర్థిక అందజేసిన నాయకులలో మాజీ సర్పంచ్ నేతగాని కృష్ణ, నాయకులు రేగట్టె రాజశేఖర్ రెడ్డి, రేగట్టె నవీన్ రెడ్డి, గడుసు శేఖర్ రెడ్డి, వారాల రమేష్, స్థానిక సర్పంచ్ మల్ల బాలకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన వేముల వీరేశం

నార్కట్‌పల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త

నవంబర్ 30 న జరుగనున్న తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిచేవిధంగా ఆశ్వీదించాలని మండలంలోని ఎస్సీ కాలనీలోని శ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ శాసన సభ్యులు వేముల వీరేశం.అనంతరం అన్ని వార్డులలో కలియతిరుగుతూ ప్రచారం నిర్వహించి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు.

**పార్టీలో చేరికలు -** ఈ సందర్భంగా బిఆర్ఎస్‌కు చెందిన పలువురు నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.పార్టీలో చేరిన జిల్లా మైసయ్య, మంద నగేశ్, పరశురామ్, నాగరాజు, మహేశ్, ఆంజనేయులు, దుర్గేశ్, జాని, సుధాకర్, ప్రవీన్, సుధాకర్‌లకు ఆయన పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య,ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, సట్టు



సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, సిలివేరు గిరి, ఐతరాజు వెంకన్న, భరత్, జిల్లా చంటి, రమేష్, నాగరాజు, సత్యనారాయణ, రాధారపు విజయలక్ష్మి భిక్షపతి, వెంకటాచారి, దోసపాటి కోటయ్య,ఇదుకుళ్ల భిక్షమయ్య , దోసపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి: నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి ముందుకు సాగుతుందని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కొండపాకగూడెం, శేరుబావిగూడెం గ్రామాలలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు.ఏ రాష్ట్రానికైనా, గ్రామానికైనా అభివృద్ధికి దోహదపడే ముఖ్యమైన వసతులలో భాగమైన నీరు, విద్యుత్, రోడ్ల వంటి మౌలిక వసతులను గతంలో ఎన్నడూలేని విధంగా మారుమూల గ్రామాలకు కూడా చేరవేసి అందరినీ కలిపి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతున్న కేసీఆర్‌ను మరోమారు ముఖ్యమంత్రిగా ప్రజలు ఆశీర్వదించాలని, అదే విధంగ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న తనను గెలిపించాలని ఆయన



కోరారు.పార్టీని మారిన నాయకులు కాదు ఓట్లు వేసే ఓటర్లు, వేయించే కార్యకర్తలే తమకు ముఖ్యమని, పదవులు, డబ్బు కోసం ఆశపడే నాయకులు కాదు పార్టీకోసం కష్టపడే కార్యకర్తలే తన వెంట ఉంటారని, కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి,స్థానిక సర్పంచ్ అలుగుబెల్లి సత్తిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరు శంకర్, నాయకులు బత్తుల అనంత రెడ్డి, బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, మేకల రాజిరెడ్డి, ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదుకోవడమే తప్ప దండుకోవడం మాకు తెలియదు

మాజీ ఎంపి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

రామన్నపేట, నవంబరు6 ప్రభాతవార్త

కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేయడమే తప్ప డబ్బులు దండుకోవడం మా కోమటిరెడ్డి బ్రదర్స్‌కు తెలియదని మాజీ ఎంపి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. నకిరెకల్ ఎమ్మెల్యేగా వేముల వీరేశంను గెలిపించాలని కోరుతూ స్థానికంగా ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కే.సీ.ఆర్, కే.టీ.ఆర్ లాంటి వారినే మూడు చెరువుల నీళ్ళు తాగించిన దృశ్యం మును గోడు ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ గమనించారని, మునుగోడులో తనశాసనసభ అభ్యర్థిత్వాన్ని రద్దు చేసుకుని ఎన్నికలకు వెళితే వెంటనే మునుగోడు ప్రాంతానికి 500కోట్ల రూపాయల నిధులు కేటాయించారని తెలిపారు. 100మంది ఎమ్మెల్యే లు, మంత్రులు అధికారగణం అంతా కలిసి పనిచేస్తే కేవలం వారికి దక్కిన మెజార్టీ 10వేల ఓట్లు మాత్రమేనని, ఒక్క ఓటుకు మాత్రమే



అరాచక ప్రభుత్వాన్ని అంతమొందించే శక్తి ఉంటుందని ప్రస్తుతం నకిరెకల్ ప్రజలు ఓటు విలువను చూపించాలని కోరారు. నమ్మకద్రోహం చేసి కోమటిరెడ్డి బ్రదర్స్‌ను మోసం చేసి కేసీఆర్ నుండి డబ్బులను తీసుకుని టీఆరెస్‌లో చేరి పార్టీ నాయకులను వదిలివెళ్ళిన చిరుమర్తిని ఈ ఎన్నికల్లో ఓడించాలని, కే.సీ.ఆర్ లక్షా మప్పైవేల కోట్లను ఖర్చుపెట్టి కాళేశ్వరం ప్రాజెక్ట్ కడితే ప్రస్తుతం అది కూలిపోయిందని, ప్రజల సొమ్మును నీళ్ళపాలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వాని దేనని వివరించారు. అంతకుముందు ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం మాట్లాడుతూ 20సంవత్సరాల పాటు చిరుమర్తి లింగయ్యను కార్యకర్త నుండి 2సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే నేడు వారిపై విమర్శలు చేయడం తగదని, వారిని విమర్శిస్తే సూర్యునిపై ఉమ్మేసినట్లేనని ఎద్దేవా చేశారు. ప్రజల కష్టాల గురించి ఆలోచించే వారిని ప్రజలు గుండెల్లో పెట్టుకుని చూస్తున్నారని, ప్రతీ కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజర్ల శంభయ్య, కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, పున్న లక్ష్మీజగన్‌మోహన్, గంగుల రాజిరెడ్డి, సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మందడి ఉదయ్‌రెడ్డి, గోదాసు శిరీషపృథ్వీరాజ్, ఎం.డి రెహాన్, మాదూరి జ్యోతి, జినుకల ప్రభాకర్, గుత్తా నర్సిరెడ్డి, జెల్లా వెంకటేశం,పూస బాలకిషన్, జమీరుద్దీన్ పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి బ్రదర్స్ రాజకీయ వ్యభిచారానికి పాల్పడుతున్నారు

మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్

రామన్నపేట, నవంబరు6 ప్రభాతవార్త

కోమటిరెడ్డి బ్రదర్స్ అక్రమ సంపాదనతో రాజకీయ నాయకులను సంతలో పశువులను కొనుగోలు చేసినట్లు చేస్తూ రాజకీయ వ్యభిచారానికి పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ ఆరోపించారు. మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక దళిత ఎమ్మెల్యేని ఇబ్బంది పెట్టాలని టికెట్టు ఇప్పిస్తామని నాయకుల దగ్గర కోట్లాది రూపాయలు దండుకొని ఆ డబ్బుతో నకిరేకల్ నియోజకవర్గంలో కొంత మంది నాయకులకు ప్యాకేజీలతో కొనుగోలు చేసి ఇబ్బంది పెట్టాలని చూడడం జరుగుతుంది ఎవ్వరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా నకిరేకల్ నియోజకవర్గంలో గులాబి జెండా ఎగురడం ఖాయం చిరుమర్తి లింగయ్య మూడోసారి ఎమ్మెల్యేగా గెలవడం పక్కా అని దీనిని ఎవ్వరూ ఆపలేరని



తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపిపి కన్నెబోయిన జ్యోతిబలరాం,సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం,పార్టీ పట్టణ అధ్యక్షులు పోతరాజు సాయి,జాడ సంతోష్, సర్పంచులు రేఖ యాదయ్య,ఎంపిటిసిలు గొరిగె నరసింహ, ఎండి అమీర్, ఉప సర్పంచ్ పోడిచెడు కిషన్, నాయకులు బందెల రాములు,బత్తుల వెంకన్న, సాల్వేరు అశోక్, ఎండి ఇనాయత్, అవణం రాము తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరికలు

నల్లగొండ అర్బన్, నవంబర్ 06, ప్రభాతవార్త:



నల్లగొండ మున్సిపాలిటీ 21వ వార్డు నుంచి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో యువకులు, సీనియర్ నాయకులు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రోజు టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 20 సంవత్సరాలు ఎమ్మెల్యేగా మినిస్టర్‌గా ఉండి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఏమి చేయలేక పోయాడని ఈ ఐదు సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నల్లగొండను బంగారు కొండగా మార్చుటకు ఎంతగానో కృషి చేశారని నల్లగొండ పట్టణ అభివృద్ధి దిశగా పోతున్న క్రమంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాడని 21వ వార్డు నుంచి టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్‌గా ఉన్న ఇబ్రహీం తన వెంట ఉంచుకున్నాడని ఇబ్రహీంను ఏ సమయంలోనైనా నన్ను ఫోన్ చేయగా అన్ని రకాల అత్యవసర పరిస్థితులలో స్పందించి వార్డుని అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని తెలిపారు. ఈ వార్డు కౌన్సిలర్ ఇక్కడ నుంచి పోయిన ఇబ్రహీం అనుచరగలం మహమ్మద్ ఆసీఫ్, సూఫియాన్, జునేద్, అర్భాత్, సమీర్, రిజ్వన్, ఫైజాన్, ఆశ్రార్, తళహా, అర్భాన్, అలీమ్, మరియు 21వ వార్డు యువకులు నన్ను ప్రోత్సహిస్తూ బారీ ఎత్తున టిఆర్ఎస్ కండువాను వేసుకోవడం చాలా సంతోషదాయకమని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అసదుల్లా బేగ్, జాఫర్‌పటేల్, నల్లగొండ పట్టణ బిఆర్ఎస్ వైస్ ప్రసిడెంట్ సయ్యద్ జాఫర్, బిఆర్ఎస్ మైనార్టీ ప్రసిడెంట్ ఎండి అన్వర్‌పాషా, నల్లగొండ బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు చాంద్, 21వ వార్డు మొహమ్మద్‌దియా మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కారే

### కాంగ్రెస్,బిఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు

### బిజెపినల్లగొండ అసెంబ్లీ అభ్యర్థి మాదగాని శ్రీనివాస్‌గౌడ్

నల్లగొండ అర్బన్, నవంబర్ 06, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ప్రజల ఆశీర్వాదంతో బిజెపి సర్కార్ అధికారంలోకి రానున్నట్లు బిజెపి నల్లగొండ అసెంబ్లీ అభ్యర్థి మాదగానిశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని 46వ వార్డు బొట్టుగూడ బిజెపి నాయకులతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదగాని శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పాలనలో రాష్ట్రంలో నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణ లోపంతో కృంగిపోయిందన్నారు. ఊబీలో కూరుకుపోయిందని, ప్రజలంతా ఆలోచించి కెసిఆర్ కుటుంబ పాలన నుండి బయటపడాలన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయన్నారు. ప్రచారంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటికి వెళ్తున్న సందర్భంగా ప్రజలంతా ఆదరిస్తున్నారని ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నిధులతోనే రాష్ట్రంలో వైకుంతదామాలు, హరితహారం, మున్సిపాలిటీల అభివృద్ధితో పాటు అనేక సంక్షేమ పథకాలు ముందుకు సాగుతున్నాయని గుర్తు చేశారు.ప్రజలంతా ఆలోచించి నరేంద్రమోడీ



నాయకత్వాన్ని బలపరిచి రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తెచ్చేందుకు పాటు పడాలన్నారు. ఈకార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు బండారు ప్రసాద్, డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, నూకల వెంకట్‌నారాయణరెడ్డి,పోతేపాక సాంబయ్య, పట్టణ అధ్యక్షులు కంకణాల నాగిరెడ్డి, కౌన్సిలర్‌లు రావిరాల వెంక టేశ్వర్లు ,బొజ్జనాగరాజు, దాసరి సాయి, శక్తి కేంద్ర ఇంచార్జినరని శ్యామ్, దాసరి కృష్ణ, నరాలశంకర్, పెరిక మునికుమార్, చర్లపల్లి గణేష్, ఏరు కొండ హరి, గాలి శ్రీనివాసు, దినేష్‌గౌడ్, గోవర్ధన్‌చారి, బాలాజీ, లోహిత్‌రెడ్డి, వెంకటేష్, బిజెపినాయకులు కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ వార్త

## గులాబి పార్టీలోకి వలసల జోరు

.. మళ్లీ ఏర్పడేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

..... బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రకుమార్, బిల్యా నాయక్

దేవరకొండ,6నవంబర్,ప్రభాతవార్త:




దేవరకొండ నియోజకవర్గంలోని వివిద పార్టీల నుండి గులాబి పార్టీలోకి వలసలన జోరు పెరుగుతున్నదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్ర కుమార్, కేతావత్ బిల్యా నాయక్‌లు అన్నారు. సోమవారం పట్టణంలోని మల్లేపల్లి కొండమల్లేపల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు ఇస్లావత్ అభిషేక్ నాయక్ ఆధ్వర్యంలో 1000మంది, గౌరికుంట తండాకు చెందిన 100 కుటుంబాలు, దేవరకొండ పట్టణంలోని 5వ వార్డుకు చెందిన100మంది రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికి గులాబి కండువాలు కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బిఆర్ఎస్ అభ్యర్థి రవీంద్రకుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించడానికి ముందుకు వెళతామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హనుమంతు, వెంకటేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దస్రు నాయక్, కేసాని లింగారెడ్డి, పసునూరి యుగందర్‌రెడ్డి, మారుపాకులు సురేష్‌గౌడ్, కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజి ఎంపిపి మేకల శ్రీనివాస్‌యాదవ్, యువజన విభాగం అధ్యక్షుడు తులసిరామ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## జనం మెచ్చిన జననేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

### మండలయువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్

తిప్పర్తి, నవంబర్ 06, ప్రభాతవార్త:

జనం మెచ్చిన జననేత పేద ప్రజల అపద్భాందవుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అని తిప్పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుదీర్ అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలోని ఇంటింటి ప్రచారంలో గ్రామస్తులతో కలిసి కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీపథకాలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ మన అందరి ఆశకాంగ్రెస్ తెలంగాణకు శ్వాస అని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ని గెలిపించుకోవాలని కోరారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన కుమారుని పేరుతో ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ సాయం చేసే ఏకైక నాయకుడు మన వెంకట్‌రెడ్డి అన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మండల ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో తిప్పర్తి ఎంపిటిసి 1 పల్లె ఎల్లయ్య, తెలంగాణ గౌడ సంఘం మండల అధ్యక్షులు తండు సతీష్‌గౌడ్, ఎస్సీ సెల్ మండలఅధ్యక్షులు ఆదిమల్ల సురేష్, వార్డు మెంబర్ వంగూరిగిరి, గొంగ్ర సైదులు, మేడబైనా శివయాదవ్, తోట సతీష్‌రెడ్డి,జీడిపల్లి శేఖర్‌రెడ్డి, కొమ్మన బోయిన సైదులు యాదవ్, నాగయ్య, కోటేష్, సాగర్,మహేష్, చలపతిరెడ్డి, పరమేష్, వడ్డేపల్లి జానయ్య, వెంకన్న,నాగయ్య, తరుణ్, భాస్కర్, లింగయ్య,సైదులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడులో బిఆర్ఎస్‌కు భారీ షాక్

-బిఆర్ఎస్ పార్టీని రాజీనామా చేసిన ప్రజాప్రతినిధులు

-మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడి నియంతృత్వ ధోరణి నచ్చకనే రాజీనామాలు

-చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డిరాజు, నాంపల్లి జడ్పీటిసి ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, మునుగోడు జడ్పీటిసి నారబోయిన స్వరూప రవిముదిరాజ్, నారాయణపురం ఎంపిపి గుత్తా ఉమాప్రేమ్‌చందర్‌రెడ్డి

-రెండురోజులలో భవిష్యత్ కార్యాచరణ



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:

మునుగోడు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. నియోజకవర్గంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్, నాంపల్లి, మునుగోడు జడ్పీటిసిలు, నారాయణపురం ఎంపిపి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మునుగోడు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నిరంకుశ వైఖరి నచ్చకనే బిఆర్ఎస్ ముక్కుమ్మడిగా రాజీనామా చేస్తున్నట్లు తెలంగాణ మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, నాంపల్లి జడ్పీటిసి ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, మునుగోడు జడ్పీటిసి నారబోయిన స్వరూపరాణి రవికుమార్, నారాయణపురం ఎంపిపి గుత్తా ఉమాప్రేమ్ చందర్‌రెడ్డి, నాంపల్లి వైస్ ఎంపిపి పానుగంటి రజనివెంకన్న తదితరులు తెలిపారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని మునుగోడు జడ్పీటిసి నారబోయిన స్వరూపరవికుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాటాడుతూ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకం రెడ్డిని ఉప ఎన్నికల్లో గెలిపించి తప్పు చేశాం అంటూ అధిష్టానంపైన మండిపడ్డారు. కూసు కుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రవర్తనతో కార్యకర్తలు, నాయకులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతిధులుగా ఉన్నా మాకు ఉప ఎన్నిక తర్వాత పార్టీలో ఎక్కడ కూడా గుర్తింపు కల్పించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 ఎన్నికల్లో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి డిపాజిట్ కూడా దక్కదని ఆయన ఓటమి కోసమే తామందరం కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. సొంత పార్టీ ప్రజాప్రతినిధులపైనే అవిశ్వాస తీర్మానాలు పెట్టించిన దుర్మార్గుడు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అని అన్నారు. పేదల భూములు కాజేసిన చేసిన దుర్మార్గుడు, కూసుకుంట్ల అక్రమాస్తులు, బినామీ ఆస్తులు బయట పెడతామని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీలోనే ఉండి ప్రతిపక్ష పార్టీలో ఉన్నట్లు అనిపిస్తుంది అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత నాలుగున్నర సంవత్సరాల నుండి పార్టీలో తమకు అన్ని విధాలుగా సహకరించిన ముఖ్యమంత్రి కెసిఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపు తున్నట్లు తెలిపారు. పార్టీ మీద ఇష్టం లేక రాజీనామా చేయడం లేదని, కేవలం మునుగోడు శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నియంతృత్వ ధోరణిని నచ్చని పార్టీకి దూరమవుతున్నట్లు పేర్కొన్నారు. రెండు రోజులలో కార్యకర్తలతో సమావేశమై త్వరలో మూకుమ్మడి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. రాజీనామా లేఖలను పార్టీ అధిష్టానికే పంపిస్తామని తెలిపారు. పార్టీలో సరైన గుర్తింపు లేకనే ఇలా చేస్తునామని ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అర్థం చేసుకోవాలని అన్నారు.

# హామీలను 100రోజుల్లోనే అమలు చేస్తాం

### ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**చిట్యాల రూరల్, నవంబర్ 06,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలుచేస్తామని టిపిసిసిస్టార్ క్యాంపెయినర్ భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికిచెందిన మాజీ సర్పంచ్ నర్రా మోహన్‌రెడ్డి, పెద్దకాపర్తి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ నూతి సత్యశ్రీ వెంకటేశం, మాజీఎంపిటిసి ఒర్సు లక్ష్మమ్మ యాదయ్య, వార్డు సభ్యులు తోటకూరి లక్ష్మమ్మ, చేపూరి భవాని బాబురావు, గుండెపూరి చంద్రయ్య, ముదిరాజ్‌మహాసభ జిల్లా కార్యదర్శి నూతి వెంకటేశం, దేవస్థానం మాజీ చైర్మన్ తెల్సూరి సైదులు యాదవ్, యాదవసంఘం మాజీఅధ్యక్షులు తెల్సూరి యాదయ్య, విద్యాకమిటి వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్, వివిధ సంఘాల నాయకులు గుండెపూరి శేఖర్, పోట్లపల్లి యాదయ్య, గోపగోని గోపాల్, ఏర్పుల కురుయాదయ్యలు, నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం ఆధ్వర్యంలో ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో ఆదివారం రాత్రి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఎంపి కోమటిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ ఋణం తీర్చుకునే అవకాశం వచ్చింది. పార్టీ గ్యారంటీ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ 12సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి, మండల అద్యక్షులు గుడిపాటి లక్ష్మినర్సింహ్మా, ఏఎంసి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, గ్రామశాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల కోసం అభ్యర్థుల పాట్లు

**చిట్యాలరూరల్,నవంబర్ 06, ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల్లో ఓట్ల కోసం రాజకీయ నాయకులు రకరకాలుగా పాట్లు పడుతున్నారు. తాజాగా సోమవారం నకిరేకల్ బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి మేడిప్రియదర్శిని చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్డు ప్రక్కనున్న ఇడ్లీ బండి వద్ద కొద్దిసేపు దోసెలు వేశారు. అలాగే ఓ సైకిల్ రిపేర్ కేంద్రానికి వెళ్ళగా వికలాంగుడైన ఆసీఫ్ ఆసమయంలో పనిచేస్తుండటంతో అతనికి సైకిల్ రిపేర్ చేయడంలో సాయం చేసింది గ్రామస్తులతో పాటు పలువురు అక్కడకు చేరుకోవటంతో సందడి వాతావరణం నెలకొంది ఈకార్యక్రమంలో బిఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుకే ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. ఆమె వెంట నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, మండల అధ్యక్షులు జోగు శేఖర్, బుస్సు శ్రీకాంత్, తేజ్, మల్లేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పమాదవశాత్తు నీటిలో పడి వ్యక్తి మృతి

**కేతేపల్లి, నవంబర్ 06, ప్రభాతవార్త:**



గుడివాడ గ్రామానికి చెందిన చెవుగోని జానయ్య తండ్రి సైదులు వయస్సు 52, కులం: గౌడ్, వృత్తి: వ్యవసాయం అను అతను గుడివాడ గ్రామ చెరువులోకి గాలంతో చేపలు పట్టుటకు ఆదివారం వెళ్ళి ప్రమదవశాత్తు నీటిలో పడి చనిపోయి తేలియాడుతున్న శవాన్ని చూసిన గ్రామస్తులు మాకు సమాచారం ఇవ్వగా మేము ఘటనా స్థలానికి వెళ్ళి అట్టి శవాన్నిపోస్ట్‌మార్టం నిమిత్తం నకిరేకల్‌ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించి ఆయన భార్య అయిన చెవుగోని యల్లమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు ప్రారంభిస్తున్నట్లు కేతేపల్లి ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.

## పూలమాల వేసి నివాళులర్పించిన ఎంపి బడుగుల లింగయ్య యాదవ్

**కేతేపల్లి,నవంబర్ 06, ప్రభాతవార్త:** కేతేపల్లి మండల భీమారం గ్రామానికి చెందిన ఆవుదొడ్డి సైదమ్మ సోమవార మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న రాజ్యసభ సభ్యులు ఎంపి మరియు సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ గ్రామానికి వచ్చి ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది. వీరి వెంట భీమారం సర్పంచ్ బడుగుల శ్రీనివాస్‌యాదవ్, బోళ్ళవెంకట్‌రెడ్డి, ఎంపిపి శేఖర్, నల్లగొండ జిల్లా కేబుల్ అసోసియేషన్ అధ్యక్షులు బడుగుల ఉపేందర్ యాదవ్, బడుగుల నాగేశ్వర్ రావు, గుండెబోయిన కోటేష్ యాదవ్, గుండెబోయిన నగేష్ యాదవ్, కె.శ్రీనివాస్, చిమట వెంకన్న,వర్రె వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



## మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సభ్యులకు షీల్డులు బహుకరణ

**గుర్రంపోడ్, నవంబర్ 06, ప్రభాతవార్త:**



గుర్రంపోడ్ మండల పరిధిలో గల పాల్వాయి గ్రామానికి చెందిన మేకల వెంకన్న ముదిరాజ్ పిలుపు మేరకు విచ్చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి చేతుల మీదుగా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సభ్యులకు షీల్డులు మరియు ఐడి కార్డులు బహుకరించడం జరిగింది. ఈకార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ మేకల వెంకన్న ముదిరాజ్, అధ్యక్షులు మేకల వెంకటయ్య ఉపాధ్యక్షులు మేళ్ళ వెంకటయ్య, కార్యదర్శిగుర్రం గోవింద్, డైరక్టర్లు కొట్టా వెంకటయ్య, కొట్టారాములు, జోగు మారయ్య, లింగమ్మ, మరియు ఇతర పాల్వాయి గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు మాజీ కో ఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, రామకృష్ణ, గజ్జల నాగార్జున రెడ్డి, అబ్దుల్ కరీం,అనుముల కోటేష్, గజ్జల శివానంద రెడ్డి, భవనం మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విధానాలు నచ్చకనే కాంగ్రెస్‌లో చేర

**చిట్యాల,నవంబర్ 06, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విధానాలు నచ్చకనే తను పార్టీ మారినట్లు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోమటిరెడ్డి బ్రదర్స్‌పై నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేసిన వ్యాఖ్యలను ఖండించారు. రాజకీయంగా భవిష్యత్తును ఇచ్చిన వారి మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని అన్నారు. మండలం నుండి ఇంకా చాలా మంది నాయకులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ కోనేటి కృష్ణ, నాయకులు సాగర్ల గోవర్ధన్, జిట్టా చంద్రకాంత్‌లు ఉన్నారు.




## గ్యారంటీ లేని పార్టీలను నమ్మి మోసపోవద్దు

**చిట్యాలరూరల్, నవంబర్ 6, ప్రభాతవార్త**



మాయమాటలు చెబుతూ ప్రజల్లోకి వస్తున్న ప్రతిపక్ష పార్టీలను నమ్మి మోసపోవద్దని ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, నకిరేకల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే తిరిగి అధికారంలోకి వస్తుందని, ఆయనే మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. చిట్యాల మండలంలోని నేరడ, ఎలికట్టె గ్రామాల్లో సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మేనిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యాస్ సిలిండరు రూ.400కే అందజేస్తామని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సన్నరకం బియ్యం అందిస్తామన్నారు. రైతుబంధు, అసరా పింఛన్లు పెంచుతామని వివరించారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానన్నారు. అన్నీ గ్రామాల్లో సీసీ రోడ్లు వేశానన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, వైస్ ఎంపిపి మర్ల అలివేలు రాంరెడ్డి, కొలను వెంకటేష్‌గౌడ్, సర్పంచి ఉయ్యాల సత్తయ్య, ఎంపిటిసి గొలనుకొండ దశరథ, మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, నాయకులు సన్యాసిరావు, ఉయ్యాల కృష్ణయ్య, ఉప్పొల్ల నాగరాజు, మండలి శ్రీనివాస్, ఉయ్యాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి,ఐక్యత సాధ్యం

### తెలంగాణ కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

### దత్తత పేరుతో సిఎం కెసిఆర్ నల్లగొండ ప్రజలను మోసం చేసిండు

### ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**నల్లగొండ అర్బన్, నవంబర్ 06, ప్రభాతవార్త:** జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌పార్టీతోనే అభివృద్ధి, ఐక్యత సాధ్యమని నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో పానగల్‌తో పాటు నల్లగొండ నియోజకవర్గంలోని వివిద గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎంపి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలో చిన్న పార్టీలే అధికారంలోకి వస్తాయని కెసిఆర్ పేర్కొనడం సిగ్గుచేటన్నారు. జాతీయ పార్టీ అని చెప్పుకుంటూ చిన్న పార్టీలే అధికారంలోకి వస్తాయని సిఎం మతిభ్రమించి మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ అందరికి అకౌంట్‌లో రూ.15లక్షలు వేస్తా సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు వేస్తానని పది సంవత్సరాలు నుంచి ఇంతవరకు అకౌంట్‌ల పైసా వేయలేదు. ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని పక్కదారి పట్టించడానికి కెసిఆర్ కొత్తనాటకంఆడుతున్నాడని విమర్శించారు. నీళ్ళు, నిధులు, నియామకాలుకోసం ఏర్పడింది తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకోవడం బాధకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నల్లగొండ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదన్నారు. దత్తతపేరుతో సిఎం కెసిఆర్ నల్లగొండ ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి, నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మాడుగుపల్లి జెడ్పిటిసి సైదులు, మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్, సుందర్, గుండగోని నాగయ్య, వెంకట్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# 9.250 కిలోల గంజాయి పట్టివేత

**ఇద్దరు నిందితుల రిమాండ్**

**-మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ మహేశ్వర్‌రెడ్డి**

**మిర్యాలగూడ క్రైం, నవంబర్ 6 ప్రభాతవార్త :** మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండలం తాళ్లవీరప్పగూడెం గ్రామ శివారులోని యాద్రాదిపవర్‌ప్లాంట్ వద్ద గంజాయి విక్రయిస్తున్న ఇరువురు అంతర్ రాష్ట్ర నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద రూ.9.250 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాలు ప్రకారం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన మనోరంజన్‌సర్కార్, జార్ఖండ్‌కు చెందిన మహమ్మద్ షకీల్‌అన్సారిలు గతంలో వైటిపిఎస్‌లో వంటవారిగా పనిచేస్తూ స్థానికంగా పరిచయాలు పెంచుకొని అనంతరం పని మానివేసి నల్లగొండ జిల్లా కేంద్రంలోని శ్యామ్‌నగర్‌లో ఓ ఇంటిని కిరాయికి తీసుకొని కిరాణాషాప్ నడిపిస్తూ అక్కడి నుండి వైటిపిఎస్ వద్దకు గంజాయిని రవాణా చేస్తూ విక్రస్తున్నారన్న సమాచారంతో ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు కాపుగాసి తమ సిబ్బందితో దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకోవడంతో పల్సార్ బైక్ పై తరలిస్తున్న 5కిలోల గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం వారిని విచారించి నల్లగొండలోని కిరాణాషాపులో సోదా చేయగా మరో 4.250 కిలో గ్రాముల గంజాయి లభ్యమైనట్లు తెలిపారు. మొత్తం 9.250 కిలోల గంజాయి దొరికినట్లు తెలిపారు. నిందితులు ఇరువురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐలు రామకృష్ణ, వై.లావణ్య, ఫర్వీన్‌లున్నారు.



# జోరుగా ఇసుక అక్రమ రవాణా

**అనంతారం, తాటిపాముల బిక్కేరు వాగు నుండి అక్రమ ఇసుక రవాణా**

**సీసీ కెమెరా సాక్షిగా పోతున్న ఇసుక ట్రాక్టర్లు**

**పట్టించుకోని పోలీసులు**

**తిరుమలగిరి 06 ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో ఇతర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్న ఏలాంటి లైసెన్స్ లేకుండా పర్మిషన్ లేకుండా వెళ్తున్న ఇసుక ట్రాక్టర్లను మాత్రం చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థానిక పోలీసులు అర్ధరాత్రి నుంచి ఉదయం 10 గంటల వరకు ఇసుక ట్రాక్టర్లు వెళ్తున్నాయి. అక్రమ ఇసుక రవాణాపై గతంలో పోలీస్ స్టేషన్‌లో, రెవెన్యూ కార్యాలయంలో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది పోలీసుల కనుసైగలలోనే ఈ అక్రమ ఇసుక రవాణా సాగుతుందని తెలుస్తోంది. 100కు కాల్ చేసిన మరల పోలీసులే ఇసుక వ్యాపారులకు సమాచారమిచ్చి వాళ్లను అప్రమత్తం చేస్తున్న సమయాలు చాలా ఉన్నాయని ఇక్కడి ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే భువనగిరిని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తా

**బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి**



**భువనగిరి ప్రభాతవార్త:** భువనగిరి మండలం బస్వాపూర్ గ్రామంలో భువనగిరి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పైళ్ళ శేఖర్ రెడ్డి అసమర్థత వల్ల భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందడంలో కుంటుపడిందని, హైదరాబాద్‌కు కూత వేటు దూరంలో ఉండి ఎంతో అభివృద్ధి చెందాల్సిన భువనగిరి నియోజకవర్గం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని, ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువత పెరిగిందని, రెండు పర్యాయాలు ఎమ్మెల్యే అయినప్పటికీ శేఖర్ రెడ్డి భువనగిరికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలని తేలేకపోవడం అసమర్ధ పాలనకు నిదర్శనమని విమర్శించారు. పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందాల్సిన భువనగిరిలో ఐటీ, ఇతర పరిశ్రమలు రాకపోవడానికి పదేళ్లుగా ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి ప్రజా సమస్యలపై మౌనం వహించడమేనని, ఇసుక, గుట్టలను కబ్జా చేసి స్వలాభం చూసాడే తప్పా ప్రజా సమస్యలను పట్టించుకోలేదని, కేసీఆర్ ముఖ్యమంత్రి హయాంలో ఎమ్మెల్యేగా ఉన్న శేఖర్ రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. బస్వాపూర్ గ్రామ ప్రజలు తమ ఓటు ద్వారా ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇస్తే నిరుద్యోగులకు ఉపాధి కలిగేలా ఇక్కడికి ఐటీ హబ్ ఏర్పాటు చేసి 30వేల మందికి ఉపాధి కల్పిస్తామన్నారు. అనంతరం గ్రామంలో బీజేపీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాటూరి అనిల్, కదారి వెంకటేష్, ఉడుత చంటి బాబు, దూసరి మహేష్, దుర్గపతి శ్రీను, శ్రీకాంత్, మచ్చ విష్ణు, మచ్చ శివకుమార్, పులి స్వామి, ఉడుత గణేష్, పులి ప్రదీప్, పులి సాయి బాబు, దుసరి గణేష్, ఇంద్ర మహేష్, రాసాల శివలింగయ్య, రాసాల వీరకుమార్, మాటురి సాయి, ఉడుత భార్గవ్, అరుముళ్ళ ఆంజనేయులు, నరాల మల్లేష్, కావడి నూతన్, రాసాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్‌లో అన్ని వసతులను వెంటనే పూర్తి చేసుకోవాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు జెండగే**



**భువనగిరి ప్రభాతవార్త:** పోలింగ్ స్టేషన్‌లో అన్ని వసతులను వెంటనే పూర్తి చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే సెక్టార్ ఆఫీసర్లను ఆదేశించారు. సోమవారం ఆయన 94 భువనగిరి, 97 ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన 64 మంది సెక్టార్ అధికారులకు విధులు, బాధ్యతలపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని సెక్టార్ల వారిగా పోలింగ్ స్టేషన్‌లలో త్రాగునీరు, ర్యాంపులు, విద్యుత్ సౌకర్యం, వెబ్ కాస్టింగ్ కోసం అవసరమైన త్రీపెన్ సాకెట్ల ఏర్పాటు, ఫ్యాన్స్, టాయ్లెట్స్, ఫర్నీచర్, టెంట్‌ల ఏర్పాట్లపై విఫలంగా సమీక్షించారు. ఇంకా మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రూట్లపై అవగాహన ఉండాలని, పోలింగ్ స్టేషన్‌లలో నెంబరు, నియోజకవర్గ నెంబరు సూచిస్తూ పెయింటింగ్ పనులు చేయడం జరిగిందని, ఇంకా ఎక్కడైనా మిగిలి ఉంటే వెంటనే పెయింటింగ్ పూర్తి చేయించాలని ఆదేశించారు. 80 సంవత్సరాలు నిండిన వారికి, దివ్యాంగులకు 12డి ఫారాముల పంపిణీ చేయడం జరుగుతున్నందున ఇంకా అందని వారు ఉంటే గుర్తించి ఉంటే వెంటనే పంపిణీ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అలాగే పోలింగ్ రోజు జరిగే పోలింగ్ విధానంపై, ఈవీఎం యంత్రాలపై, సీలింగ్ చేసే విధానంపై, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఇచ్చే ఫారములు, కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ విధానంపై, మాక్ పోల్ సర్టిఫికేట్ ఇచ్చే విధానంపై, పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు, టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు సందర్శించినప్పుడు చేపట్టిన ఏర్పాట్లపై వారికి వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

# బీసీ బిడ్డను గెలిపించండి

**బొల్లం మల్లయ్యయాదవ్**



**అనంతగిరి, ప్రభాతవార్త :** పగటి వేషగాళ్ళను పక్కన పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ఆడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య అన్నారు. ప్రచార యాత్రలో భాగంగా కొత్తగూడెం, గొండ్రియాల, లక్ష్మవరం, శాంతినగర్, మొగలాయికోట, కిష్టాపురం, బొజ్జగూడెం, అనంతగిరి, పాలవరం, పాలవరం తండా, చనుపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి ప్రతి ఒక్కళ్ళను కొనుక్కొని కాంగ్రెస్ పార్టీ చెంత చేర్చుకున్నారు. వెళ్ళిన వారి వల్ల ఒరిగిందేమీ లేదని అన్నారు. పేదరికంలో పుట్టి ప్రతి గ్రామం మా గ్రామంగా భావించి గ్రామంలో అభివృద్ధి చేశానని, డ్రైనేజీ కాలువలు, సీసీ రోడ్లు, కళ్యాణలక్ష్మి పథకాలు, సీఎం రిలీఫ్ ఫండ్‌లను, నా ఆడపడుచులకు అన్నదమ్ములకు భావించి ప్రతి ఒక్కరికి అందించానని అన్నారు. ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# డాక్టర్ అంజి యాదవ్ నామినేషన్



**కోదాడ రూరల్ ప్రభాతవార్త:**

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అంజి యాదవ్ మాట్లాడుతూ..కోదాడ నియోజకవర్గంలో అవినీతి రాజకీయాలకు కుటుంబ రాజకీయాలకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. కోదాడ నియోజకవర్గ యువత కొత్త రాజకీయ వైపు, యువ నాయకుల వైపు, ఉద్యమ నాయకుల వైపు ముగ్గు చూపుతున్నారని అన్నారు. నామినేషన్‌కి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాకు స్టేట్ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజ్ దీప్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు శేఖర్, కోదాడ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రీశుని సన్నిధిలో వైభవోపేతంగా జరుగున్న సత్యనారాయణస్వామి వ్రతాలు

-వ్రతాలు నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళిక

-వివరాలు వెల్లడించిన ఈవో గీతారెడ్డి

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి సన్నిధిలో ఈ నెల 14వ తేదీ నుండి డిశంబర్ 12వ తేదీ వరకు జరిగే కార్తీకమాసంను పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీస్వామి వారిని దర్శించుకోవడంతో పాటుగా శ్రీసత్యనారాయణ స్వామి వారి వ్రతాలు చేయించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో దేవస్థాన అధికారులు శ్రీసత్యనారాయణ స్వామి వారి వ్రతాలను భక్తులు సులువుగా చేసుకునేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించింది. ఈ మేరకు సంబంధించిన వివరాలను దేవస్థాన ఈవో గీతారెడ్డి సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కార్తీకమాసం సమయంలో భక్తులు శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం 6 బ్యాచ్‌ల చొప్పున కొండ కింద నూతన ఘాట్‌రోడ్డు పక్కన గల నూతన వ్రతమండపం ఆవరణంలో జరుపబడునని తెలియజేశారు. మొదటి బ్యాచ్‌కు ఉదయం 6.30 నిమిషాల నుండి 7.30 నిమిషాల వరకు, రెండవ బ్యాచ్‌కు ఉదయం 8.30 నిమిషాల నుండి 9.30 నిమిషాల వరకు, మూడవ బ్యాచ్ ఉదయం 10.30 నిమిషాల నుండి 11.30 నిమిషాల వరకు, నాలుగవ బ్యాచ్ మధ్యాహ్నం 12.30 నిమిషాల నుండి 1.30 నిమిషాల వరకు, ఐదవ బ్యాచ్ మధ్యాహ్నం 2.30 నిమిషాల నుండి 3.30 నిమిషాల వరకు, ఆరవ బ్యాచ్ సాయంత్రం 4.30 నిమిషాల నుండి 5.30 నిమిషాల వరకు వ్రతాలు జరిపించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా అనుబంధ ఆలయమైన శ్రీపాత లక్ష్మీనరసింహాస్వామి వారి దేవాలయం నందు ప్రస్తుతం నిర్వహించనున్న 3 బ్యాచ్‌లకు అదనంగా 2 బ్యాచ్‌లు అనగా మొత్తం 5 బ్యాచ్‌ల ప్రకారం వ్రతాలు జరిపించుటకు నిర్ణయించడం జరిగిందని అన్నారు. పాతగుట్ట నందు మొదటి బ్యాచ్ ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు, రెండవ బ్యాచ్ ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు, మూడవ బ్యాచ్ మధ్యాహ్నం 12 గంటల నుండి 1 గంట వరకు, నాలుగవ బ్యాచ్ మధ్యాహ్నం 3.30 గంటల నుండి 4.30 గంటల వరకు, ఐదవ బ్యాచ్ సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు జరుగునని తెలిపారు. అదేవిదంగా ఈ నెల 27వ తేదీన కార్తీక శుద్ధ పూర్ణిమను పురస్కరించుకుని సోమవారం ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ఎనిమిది బ్యాచ్‌ల చొప్పున వ్రతములు జరిపించుటకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. మొదటి బ్యాచ్‌కు ఉదయం 5 గంటలకు, రెండవ బ్యాచ్‌కు ఉదయం 7 గంటలకు, మూడవ బ్యాచ్‌కు ఉదయం 9 గంటలకు, నాలుగవ బ్యాచ్‌కు ఉదయం 11 గంటలకు, ఐదవ బ్యాచ్‌కు మధ్యాహ్నం 1 గంటలకు, ఆరవ బ్యాచ్‌కు మధ్యాహ్నం 3 గంటలకు, ఏడవ బ్యాచ్‌కు సాయంత్రం 5 గంటలకు, ఎనిమిదవ బ్యాచ్‌కు సాయంత్రం 7 గంటలకు నిర్వహించునని వెల్లడించారు. భక్తుల సౌకర్యార్థమై ఆన్‌లైన్ ద్వారా కూడా టిక్కెట్ బుక్ చేసుకునేందుకు యాదాద్రిటెంపుల్.తెలంగాణ.జీవోవి.ఇన్ అనే వైబ్‌సైట్ పొందుపరచడం జరిగిందని, కావున ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# జిల్లాలో 10నామినేషన్లు దాఖలు




ప్రభాతవార్త సూర్యాపేట:

జిల్లాలో సోమవారం వివిధ పార్టీలకు చెందిన 10మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో వస్కుల సైదమ్మ ఎంసిపిఐ(యు) పార్టీ నుండి నామినేషన్ వేశారు. కోదాడ నియోజకవర్గంలో ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి డాక్టర్ మల్లేబోయిన ఆంజనేయులు నామినేషన్ వేశారు. సరసాని సుధాకర్‌రెడ్డి, తండు ఉపేందర్, గంగిరెడ్డి కోటిరెడ్డిలు ఇండిపండెంట్‌లుగా నామినేషన్‌లు వేశారు. మెరిగ సైదాబాబు ధర్మసమాజ్ పార్టీ నుండి నామినేషన్ వేశారు. సూర్యాపేట నియోజకవర్గంలో ఒగ్గు వెంకన్న, మారం వెంకట్‌రెడ్డి ఇండిపండెంట్‌లుగా నామినేషన్లు వేశారు. కిరణ్ వంగపల్లి రిపబ్లికన్ సేన పార్టీ నుండి నామినేషన్ వేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఇటికల చిరంజీవి ఇండిపండెంట్‌గా నామినేషన్ వేసినట్లు కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. ఎన్నికల నామినేషన్ సమర్పించే సమయంలో నిబంధనలు పాటిస్తూ సహకరించాలని కోరారు. నామినేషన్ల స్వీకరణ ప్రాంతంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# భువనగిరి అప్పుడెట్లుండే.. ఇప్పుడెంత మారింది







మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల బాగు కోసం నిరంతరం శ్రమిస్తూ సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడు సిఎం కేసిఆర్ అన్నారు. విద్యా.. వైద్యం, ఐటి, వ్యవసాయం తదితర రంగాలపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. నియోజకవర్గంలో అందరికి దళిత బంధు, బిసి బంధు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఎవ్వరికి నియోజవకర్గంలో బిసి బంధు, ఇవ్వలేదని, దళితుడిని ధనికుడిగా చేయడమే సిఎం కేసిఆర్ లక్ష్యమన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నన్ను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటే వేయాలని కోరారు. ఈ అన్నగా, మీ తమ్ముడిగా, మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించాలని కోరారు. గొల్లగూడెం సర్పంచు గుండెబోయిన రమేష్ యాదవ్, రాయిపహాడ్ సర్పంచు ఆవుర్ల పద్మ శ్రీశైలం, సింగిల్‌విండో డైరెక్టర్ మదన్ నాయక్ తదితరులు కాంగ్రెస్ పార్టీలను వీడి తిరిగి ఎమ్మెల్యే పైళ్ల సమక్షంలో బిఆర్‌ఎస్‌లోకి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, రైతు సమన్వయ కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చీర ఐలయ్య, సుధాకర్‌రెడ్డి, గోళి పింగల్‌రెడ్డి, గాదె నరేందర్‌రెడ్డి, ఆకుల ప్రభాకర్, మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, మాదారం రామ్ కుమార్, ఎండి.అక్బర్, నారగోని మహేష్, ఆల్వ మోహన్‌రెడ్డి, జక్కి నగేష్, వేణుగోపాల్, మంచాల రవికుమార్, రాజేందర్, బక్కనన్న బాలమణి దేవదాస్, గెగ్గల్లపల్లి మాధవి పురుషోత్తంరెడిడ, ఎంపిటిసిలు గుంటిమీది అండాలు అశోక్, గోరుకంటి బాలచందర్, బీమ్లా నాయక్, సంకూరి నాగరాజు, తంతరపల్లి అంజయ య్య, పంజాల సతీష్‌గౌడ్, రమేష్‌గౌడ్, బొర్ర రమేష్, కాపర్తి రామకృష్ణ, మన్నె బాలరాజు, గుంటుపల్లి లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

# జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:



కేంద్ర ఎన్నికల సంఘం నుండి వచ్చిన వ్యయ నియంత్రణ బృందం నేతృత్వం వహిస్తున్న డిప్యూటీ ఎలక్షన్ కమీషనర్ ఎస్ఎచ్ అజయ్‌బదూ, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్, ఐటిశాఖ, వాణిజ్యశాఖ, పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి సోమవారం హైద్రాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల కమీషన్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, ఎస్‌పి అపూర్వరావు, ఎంసిసి నోడల్ అధికారి, స్పెషల్ కలెక్టర్ హరిసింగ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ మాట్లాడుతూ జిల్లాలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని వీడియో కాన్ఫరెన్స్‌లో తెలిపారు. ఈసందర్భంగా ఇప్పటి వరకు పోలీసులు, ఇతర సర్వేలైన్ ్స టీం ద్వార మొత ్తం రూ.42,00,46,385 నగదు, బంగారం, మద్యం, వస్తువులు సీజ్ చేసినట్లు తెలిపారు. అందులో రూ.11,02,1319 విలువ గల బంగారు, వెండి, అభరణాలు, రెండు కోట్ల 89లక్షల22వేల622 విలువ గల 1,27,548 లీటర్ల మద్యం, 6లక్షల66వేల375 రూపాయలు డ్రగ్స్ 22లక్షల77వేల398రూపాయల ఉచితాలు పోలీస్, ఫ్లయింగ్ స్క్వాడ్, ఎక్సైజ్‌శాఖల ద్వార తనిఖీల్లో స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న కేసుల్లో జిల్లా గ్రీవెన్స్ కమిటీ అధికారులు అన్ని రకాల ధ్రువపత్రాలు పరిశీలించి అన్ని రకాల ఆధారాలు సరిగ్గా ఉన్న కేసులకు సంబందించి 24గంటల్లో విడుదల చేస్తున్నట్లు, 10లక్షలక మించి స్వాధీనం చేసుకున్న కేసుల్లో ఐటి, వాణిజ్య పన్నుల శాఖలకు సమాచారం అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశంలు పోలీస్‌శాఖ, ఇన్‌కంట్యాక్స, జీఎస్టీ, కమర్షియల్ ట్యాక్స్ అధికారులతో ఏర్పాటు చేస్తున్నట్లు , ఫ్లయింగ్ స్క్వాడ్స్, సర్వేలెన్స్, తదితర బృందాలతో ఇప్పటికే సమావేశాలు నిర్వహించామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా, పకడ్బందీగా అమలు చేస్తున్నామని ఈ విషయంలో పోలీసులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది ఎంతో బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వర్తిస్తున్నారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు తెలిపారు.

# కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, ఎస్పీ అపూర్వరావు



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, జిల్లా ఎస్‌పి అపూర్వరావు కలసి సోమవారం పరిశీలించారు. ఆరు నియోజకవర్గాలకు సంబందించిన కౌంటింగ్ కేంద్రాల గదులను, ఈవిఎంలు భద్రపర్చే స్ట్రాంగ్‌రూంలను పరిశీలించి అధికారులకు భద్రతా పరంగా తీసుకోవాల్సి న చర్యలపై సూచనలు చేశారు. స్ట్రాంగ్‌రూంల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ సెంటర్‌లో విద్యుత్ సౌకర్యం కల్పించాలని సంబందిత అధికారులకు కలెక్టర్ సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఎస్ఈ తిరుపతయయ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఇతర అధికారులు ఉన్నారు.



# తనకు మరోసారి అవకాశం కల్పించి అసెంబ్లీ పంపించాలి



**మిర్యాలగూడ, నవంబర్ 6 ప్రభాతవార్త**

నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తామని, అందరివాడిగా పనిచేస్తానని సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజల గొంతుకైనా కమ్యూనిస్టులను గెలిపించి అసెంబ్లీకి పంపించాలన్నారు. ధన, సేవాబలం మధ్యనే ఎన్నికలు జరుగుతున్నాయని, నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండి నిజమైన ప్రజా సేవలకు ఓటేసి గెలిపించాలని కోరారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ వాహనాల్లోనే మద్యాన్ని తరలించి నిల్వ చేసినట్లు తెలిపారు. మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తానని, అందరివాడిగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానన్నారు. నిత్యం 16గంటలకు పైగా ప్రజల కోసం పనిచేసే తనకు మరోసారి అవకాశం కల్పించి అసెంబ్లీకి పంపించాలన్నారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగులు, మహిళలు, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై గొంతుకతో ప్రశ్నించి పోరాటాలు చేస్తానన్నారు. రాష్ట్రంలో 14 మంది అభ్యర్థులను ప్రకటించామని, మరో 3,4 స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు. ఈనెల 9న నామినేషన్ వేస్తామని, దీనికి నియోజకవర్గ పరిధిలో వేలాది మంది తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, పాండు, జగదీస్‌చంద్ర, సత్యనారాయణరావు, తిరుపతి రాంమూర్తి, పోలేబోయిన వరలక్ష్మి, చౌగాని సీతారాములు, రమేష్, వెంకటేశ్వర్లు, ఖాజామోహినోద్దీన్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి



**మిర్యాలగూడ,నవంబర్ 6 ప్రభాతవార్త**

సిఎం కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాయని మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా అడవిదేవులపల్లి మండలంలోని నడిగడ్డ, జాలకోటితండా, సొరెగూడెం, నల్లమిట్టతండా, బంగారికుంటతండా, చింతచెట్టుతండా, మొల్కచర్ల , బాలాజీతండా, బాల్నేపల్లి, చిట్యాల, ముదిమాణిక్యం తదితర గ్రామాల్లో ప్రగతియాత్ర నిర్వహించారు. అయా గ్రామాల్లోని పలు వీధుల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకొని ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ గిరిజనతండాలు, గ్రామీణప్రాంతాలపై తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపిపి ధనావత్ బాలాజీనాయక్, జడ్‌పిటిసి కర్రా సేవ్యానాయక్, , బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కురాకుల చినరామయ్య, మాజీ ఎంపిపి కురాకుల మంగమ్మ, మండల సర్పంచుపోరం అధ్యక్షుడు కొత్తమర్రెడ్డి, వైస్ఎంపిపి కురాకుల మల్లీశ్వరిగోపినాథ్, అయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ఎంపిటిసిలు, పిఎసిఎస్ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, గ్రామశాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# సైదిరెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారం



**నేరేడుచర్లటౌన్ నవంబర్ 6 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి రెండవసారి గెలుపే లక్ష్యంగా నేరేడుచర్లలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికల్లో ప్రకటించిన మ్యానిఫెస్టో , కెసిఆర్ బీమా, అన్నపూర్ణ పథకం ద్వారా అందరికీ సన్నబియ్యం, ఆసరా పెన్షన్ రూ.5,016 దశలవారీగా పెంపు, అ గ్రవర్ణ పేదలకు గురు కులాలు, కెసిఆర్ ఆరోగ్యరక్ష, సౌభాగ్యలక్ష్మి, రూ.400లకే గ్యాస్ సిలిండర్, మహిళ సమాఖ్యకు సొంత భవనాలు పథకాలతోపాటు ఇప్పటి వరకు బిఆర్ఎస్‌ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరిస్తూ మూడవసారి గెలిపించి హ్యాట్రిక్ సాధించడానికి సహకరించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెద్ద సైదులు, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, గుర్రం మార్కండేయ, బిఆర్ఎస్ నాయకులు ఇంజమూరి రాములు, వ జ్రం చంద్రశేఖర్, బుడిగ చంద్రయ్య, అమరవరపు భరత్, పోరెడ్డి సోమిరెడ్డి, ఊటుకూరి నటరాజ్, వినాయకరావు, కొణతం ఆదిరెడ్డి, జెట్టి వెంకన్న, సైదిరెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం



**మఠంపల్లి నవంబర్ 6 ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని హుజూర్‌నగర్ కాం గ్రెస్ పార్టీ అభ్యర్థి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అనా న్నారు. సోమవారం మఠంపల్లి మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 75 స్థానాలకుపైగా గెలిచి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రజల సొమ్ము దోచుకుందని, అభివృద్ధి ఏమీ జరగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలతో ప్రజలు కాంగ్రెస్‌పై నమ్మకం పెరిగిందని, కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు మండలంలో సాగు నీటికోసం అనేక లిఫ్ట్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, రహదారులు, మట్టపల్లి వద్ద బ్రిడ్జి నిర్మాణం, కోట్ల రూపాయల నిదులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనన్నారు. రానున్న ఎన్నిక ల్లో ప్రతి నాయకులు, కార్యకర్తలు ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకుపోయి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజునాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శివారెడ్డి, మాజీ ఎంపిపి మల్లికంటి అంజమ్మ బుచ్చయ్య, మాజీ పిఏసిఎస్ చైర్మన్ దైదా రాయలు, మాజీ ఎంపిటిసి బుడిగ జయమ్మ హుస్సేన్, వల్లపుదాసు హనుమంతుగౌడ్, చింతల గురవయ్యతోపాటు అనేక పార్టీలకు చెందిన 100 కుటుంబాలు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వారికి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతి కిశోర్‌రెడ్డి, హుజూర్‌నగర్ ఎంపిపి గూడెపు శ్రీను, అప్పిరెడ్డి, ఎక్స్ జడ్‌పిటిసి సింగారపు అరుణ సైదులు, సక్రునాయక్, చిలక గురవయ్య, మధు, బచ్చలకూరి బాబు, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్రిపుర గవర్నర్‌ను సన్మానించిన కల్పన



**ఆలేరు, నవంబర్ 6, ప్రభాతవార్త:**

ఆలేరు మున్సిపల్ కేంద్రానికి చెందిన బీజేపీ జిల్లా మహిళా కార్యదర్శి సముద్రాల కల్పన యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి దంపతులతో దేవస్థానం దర్శించుకున్న సందర్భంగా అనంతరం సోమవారం రోజున యాదాద్రి గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ సెక్రటరీ కల్పన, టౌన్ ప్రెసిడెంట్ మోర్భా కీర్తి, విజయ బబిత, లక్ష్మీ లాస్యలు తదితరులు పాల్గొన్నారు.




# పోలీస్ కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలి



**మిర్యాలగూడ రూరల్, నవంబర్ 6 ప్రభాతవార్త**

సాధారణ ఎన్నికల్లో భాగంగా ఈనెల 30న నిర్వహించనున్న ఎన్నికల్లో కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసతులను కల్పించాలని పంచాయతీ కార్యదర్శులను అదర్శ ప్రవర్త నియామవళి అధికారిణి, మిర్యాలగూడ ఎంపిడిఒ గార్లపాటి జ్యోతిలక్ష్మి ఆదేశించారు. సోమవారం మండలంలోని వెంకటాద్రిపాలెం, కేశవానగర్, టీక్యాతండా పోలింగ్ కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సరఫరా, మంచినీటి సదుపాయం,మరుగుదొడ్ల తదితర మౌలిక వసతుల కల్పనకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అమె వెంట ఎంపిఓ వీరారెడ్డి, పంచాయతీ కార్యదర్శులున్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

**మిర్యాలగూడ, నవంబర్ 6 ప్రభాతవార్త**



మిర్యాలగూడ నియోజకవర్గంలోని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా దామరచర్ల మండలం నర్సాపురం గ్రామానికి చెందిన మాలోతు శివకుమార్‌ను నియమిస్తూ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్‌యాదవ్ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం మాజీ సిఎల్‌పి నేత కుందూరు జానారెడ్డి చేతుల మీదుగా శివకుమార్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి యువతను సమీకరించి కృషి చేస్తానన్నారు. జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అందరిని కలుపుకొని పనిచేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన పిసిసి కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి,డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, పార్టీ సీనియర్ నాయకులు రామలింగయ్యయాదవ్, దామరచర్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నర్సింహ్మారెడ్డి, పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్షేమ పథకాలకు అకర్షితులై బిఆర్ఎస్‌లో చేరిక

**మిర్యాలగూడ, నవంబర్ 6 ప్రభాతవార్త**



మిర్యాలగూడ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ యూనియన్‌కు చెందిన 400మంది కార్మికులు బిఆర్ఎస్‌లో చేరారు. యూనియన్ పట్టణ అధ్యక్షుడు ఎన్‌విఎన్ బ్రహ్మచారి అధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చేరిన వారందరికి మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గులాబీ కండువాలు అహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ వర్తింపచేసే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎఎంసి మాజీ చైర్మన్ యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అమృతం సత్యం, టిఆర్ఎస్‌కెవి నాయకులు దుండిగాల అంజయ్య, యూనియన్ నాయకులు రవికుమార్, సురేష్, రాజేష్, హమీద్, బిఎన్‌చారి, నాగరాజు, జయరాజు, బ్రహ్మచారి, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి కోదాడ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం

**మోతె, నవంబర్ 6, (ప్రభాతవార్త):**



మరోసారి కోదాడ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీంద్రరావు, బొల్లం కళ్యాణ్‌యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాఘవాపురం స్టేజి వద్ద శ్రీనివాస్ ఫంక్షన్‌హాల్‌లో బారాస మండల యూత్ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. యువకులు గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో గత తొమ్మిది సంవత్సరాలలో తెలంగాణ అన్నో రంగాలలో అభివృద్ధి చెందిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు బొల్లం మల్లయ్యయాదవ్, ఎప్పుడూ ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసమే పాటు పడుతుంటాడని యువతకు ముఖ్య గమనిక జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మోతె మ ండలం నుంచి 10 వేల మెజార్టీ లీడు తీ సు కు రావాలని అని అన్నారు. బీఆర్ఎస్ మే ని ఫెస్టో చూసి ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అయింది అని తెలిపారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన దళి తబంధు, రైతుబంధు, ఉచిత కరెంట్, ఆసరా పెన్షన్ వంటి సంక్షేమ పథకాల పేర్లు మార్చి కాంగ్రెస్ గ్యారంటీల పేరుతో మోసం చేసే ప్రయత్నం చేస్తుంది అని తెలిపారు. ప్రతి ఇంటికి ధీమా పథకం 5 లక్షల భీమా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. కొంతమంది తమ స్వార్థం కొరకే పార్టీ వీడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఆర్ లింగారెడ్డి, యూత్ మండల అధ్యక్షులు షేక్ జానీ పాషా, సిరికొండ సర్వారం సొసైటీ బ్యాంకు చైర్మన్లు కొండపల్లి వెంకటరెడ్డి, ముప్పాని శ్రీధర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పొనుగోటి నరసింహారావు, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మద్దిమదుసుదన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కారింగుల శ్రీనివాస్‌గౌడ్, పిట్టల నగేస్, దేవుల నాయక్, సర్పంచులు యుగందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

# భారాస హయాంలో నియోజకవర్గ అభివృద్ధి శూన్యం

**త్రిపురారం,6నవంబర్,(ప్రభాతవార్త):**



తన తండ్రి కుందూరు జానారెడ్డి హయాంలో జరిగిన అభివృద్దే తప్ప పదేళ్ల భారాస పాలనలో నియోజకవర్గ అభివృద్ధిశూన్యమని నాగార్జున సాగర్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు అంజనపల్లి, నీలాయిగూడెం,ఘంటారావు క్యాంపు,రాగడప గ్రామాలలోని బిఆర్ఎస్‌కు చెందిన సుమారు 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి.పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్ల భారాస పాలనలో ప్రజలు అన్ని రకాలుగా విసిగిపోయారని, అసందర్భ హామీలతో ప్రజలను మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధికి ప్రజలు ఆకర్షితులై నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సంఘటితంగా పనిచేసి 6గ్యారెంటీ హామీలపై ప్రజలలో విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ప్రచారంతో పాటు నవంబర్ 30న జరిగే పోలింగ్‌లో పోల్ మేనేజ్‌మెంట్‌ను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్,ముడిమాళ్ల బుచ్చిరెడ్డి , పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి గట్టు యాదగిరి, అనంతరెడ్డి.నర్సి రెడ్డి, ధన్‌సింగ్‌నాయక్, ఆలంపల్లి జానయ్య, కసిరెడ్డి నరేష్, బొల్లం వెంకటేశ్వర్లు, పులి కృష్ణయ్య, బుర్రి వెంకయ్య, బాలకృష్ణ, నజీమ్, కొండల్,తదితరులు పాల్గొన్నారు.

# భారాస మాటలు నమ్మకండి

**త్రిపురారం,6నవంబర్,(ప్రభాతవార్త):**



గత తొమ్మిదేళ్ల ప్రభుత్వ హయాంలో వివిధ వర్గాల ప్రజలు మోసం చేసిన భారాస మాటలు నమ్మి మోసపోవద్దని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం మండల కేంద్రంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అనుముల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ఎన్నికల ప్రణాళిలో పేర్కొన్న 6గ్యారెంటీ హామీ పథకాలను వివరిస్తూ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ రాబోయే 20రోజులు పార్టీ కొరకు కష్టపడి పని చేయాలని, హామీల అమలలో విఫలమైన బిఆర్ఎస్ నాయకులను ఇండ్లముందుకు వస్తే ప్రశ్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి ఉప సర్పంచ్ పిబి శ్రీనివాస్, ఆలంపల్లి జానయ్య,అనుముల నర్సి రెడ్డి, కసిరెడ్డి నరేష్,చిలుముల శ్రీను, కోఆప్షన్ సభ్యులు షేక్ హుస్సేన్ కూతాటి సాంబయ్య, జహంగీర్,నగిరి శ్రీను, అభిముళ్ల వెంకటేశ్వర్లు(పండు) అజయ్ ,రవి, కమలహాసన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వసరాం తండాలో జరిగిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో జడ్పీటిసి ధనావత్ భారతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మ ,తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డను ఆశీర్వదించండి, అభివృద్ధి చేసి చూపిస్తా

**త్రిపురారం,6నవంబర్,(ప్రభాతవార్త):**



నాగార్జున సాగర్ నియోజకవర్గ ఆడబిడ్డగా ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే మీకు అండగా ఉండటంతోపాటు అభివృద్ధి చేసి చూపిస్తానని సాగర్ బిజెపి అభ్యర్థిని కంకణాల నివేదితరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొణతాలపల్లి,కామారెడ్డిగూడెం, కంపాలపల్లి, కంపసాగర్,దుగ్గేపల్లి తదితర గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో దీర్ఘకాలం ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన జానారెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే నోముల భగత్ చేయని అభివృద్ధి కార్యక్రమాలను మీకు చేసి చూపిస్తానని ,నిరుద్యోగ యువతకు ప్రతి ఇంటికి 50మందికి స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తానని అన్నారు. బిజెపి పార్టీ మహిళలకు ఇస్తున్న అవకాశాలకు ప్రత్యక్ష నిదర్శనమే తనకు ఈ అవకాశమన్నారు. దేశంలోని నరేంద్రమోడి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. బిజెపితోనే సామాజిక న్యాయం సాధ్యమని, మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత బిజెపిదన్నారు.అంతకుముందు ఆయా గ్రామాలలో కోలాటం, డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, నాయకులు చెన్ను వెంకట నారాయణరెడ్డి ,పార్టీ మండల అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, కటికం మల్లికార్జున్,గోవర్ధన్, దశరథ, లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# బీఆర్ఎస్ ప్రజలకు చేసిందేమీ లేదు

**అడ్డగూడూరు (ప్రభాతవార్త):**



తొమ్మిదేళ్లుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ బడుగు, బలహీన వర్గాలకు ప్రజలకు చేసిందేమీ లేదని తుంగతుర్తి బిజెపీ పార్టీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని గట్టు సింగారం, మానాయికుంట, వెల్దేవి, ఆజింపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం పాల్గొని ప్రసంగించారు. వివిధ సంక్షేమ పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను తమ నిధులుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. స్థానికుడినైన నాకు ఒక్క అవకాశం కల్పించి అసెంబ్లీకి పంపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కడియం సోమన్న, కురాకుల వెంకన్న, మేకల ఇమ్మానియేల్, బోయిని ఏకస్వామి, ఆ గ్రామాలలో బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి సెగ్మెంట్‌కు మూడు నామినేషన్ దాఖలు

**భువనగిరి (ప్రభాతవార్త):**

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ఘట్టం ప్రారంభమైన నాలుగో రోజున భువనగిరి సెగ్మెంట్‌కు ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేశారు. ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా నల్ల నరేందర్, స్వతంత్ర అభ్యర్థులుగా నీల నరసింహ, పంజాల సురేష్‌లు తమ తమ అనుచరులతో ర్యాలీగా విచ్చేసి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

# కాంగ్రెస్ టికెట్ నాకే వస్తుంది

**అడ్డగూడూరు (ప్రభాతవార్త):**



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకే వస్తుందని ఆ పార్టీ నాయకుడు ఐటికాల చిరంజీవి ఆశా భావం వ్యక్తం చేశారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు అడ్డగూడూరు మండల కేంద్రం నుండి ర్యాలీగా బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు పర్యాయాలుగా ప్రజాసేవకుడిగా నియోజకవర్గ ప్రజల మధ్యలో ఉన్నానని, కాంగ్రెస్ అధిష్టానం తనను గుర్తించి బి ఫామ్ ఇస్తే బిఆర్ఎస్, బీజేపీ పార్టీలను ఓడిస్తానని తెలిపారు.

# ఎమ్మెల్యే పోటీలో పెంట రమేష్ నామినేషన్ దాఖలు

**రాజాపేట (ప్రభాతవార్త):**



రాజాపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది, ప్రజా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంట రమేష్ సో మవారం అసెంబ్లీ ఎన్నికల సం దర్భంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల అధికారికి తన నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నోటుకు ఓటు అనే సిద్ధాంతానికి పూర్తిగా వ్యతిరేకమని ఆయన చెప్పారు. తనను గెలిపిస్తే ఆలేరులోని సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేయనున్నట్లు చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు



భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త: భూదాన్ పోచంపల్లి మండలంలోని ధర్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమవారం భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో వెంకటేష్ గౌడ్, శివశంకర్ గౌడ్, కృష్ణ గౌడ్, హరిశంకర్ గౌడ్, రాముత్యం గౌడ్, అమనకంటి వెంకటేష్, మల్లేష్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ చేసుత్ను అవినీతి పాలన వలన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పే సమయం వచ్చిందని, ప్రజలందరూ చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీతోనే మన భవిష్యత్ బాగుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేశం యాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు భూపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు విజయ్ పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమం



తుర్కపల్లి ప్రభాతవార్త: తుర్కపల్లి మండలంలోని రామోజీనాయక్ తండా, దేవోజీ నాయక్ తండా, కార్పల్ల్ గడ తండా, కేశ్య నాయక్ తండా, ధర్మారం, ధర్మారం పెద్ద తండా గ్రామాలలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య చెయ్యి గుర్తు మీద ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను గడప గడపకు తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి కొంషెట్టి నర్సింహులు, వీరారెడ్డి పల్లి ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, రుస్తాపూర్ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకెన వెంకటేష్, జిల్లా కిసాన్ సెల్ ఉప అధ్యక్షులు ఎడ్ల చంద్ర శేఖర్ రెడ్డి, ఆలేరు నియోజకవర్గం ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు నిఖిల్ గౌడ్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు పట్టు నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రఘు, మైనారిటీ సెల్ అధ్యక్షులు అసద్ బిగ్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి పవన్ రాజ్, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి బానోత్ వినోద్ నాయక్, తిర్మలాపూర్ ఉప సర్పంచ్ సముద్రాలా వెంకటేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలు యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు భూపాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు శివ నాయక్, రాములు నాయక్, ఓంకార్, దూప్సింగ్, సుదర్శన్ గౌడ్, కాసనా, నరేందర్ నాయక్, సురేందర్ నాయక్, మోతుకుపల్లి రఘు, పంగాల బాలకృష్ణ, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ పంగాల కిష్టయ్య, గట్టు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# భువనగిరి బీఆర్ఎస్ పార్టీలో కోనపురి కవిత హై డ్రామా

-పార్టీని వీడి ఎమ్మెల్యేగా నామినేషన్ వేస్తున్నానని మీడియా సమావేశం ఏర్పాటు

-ఎమ్మెల్యే ఇచ్చిన కార్పొరేషన్ చైర్మన్ పదవి హామీతో రాజీనామా ఉపసంహరణ



భువనగిరి ప్రభాతవార్త: భువనగిరి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీలో హై డ్రామా చోటుచేసుకుంది. వలిగొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మాజీ నక్సలైట్ కోనపురి రాములు భార్య కోనపురి కవిత గత కొన్ని రోజులుగా తనను పార్టీలో పట్టించుకోవడం లేదు, మన పార్టీ వారే తనను అవమాన పరుస్తున్నారని, ఈ విషయం ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డికి తెలిసినా నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొంటూ తాను పార్టీని వీడి ఎమ్మెల్యేగా నామినేషన్ వేస్తానని మీడియాతో తెలపడం పత్రికలలో రావడం జరిగింది. అయిన ఎమ్మెల్యే పట్టించుకోలేదు తన కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కోనపురి సాంబశివుడు, కోనపురి రాములు పార్టీ కోసం ఎంతో కష్టపడి ప్రాణత్యాగం చేశారని, అయిన తమ కుటుంబానికి పార్టీ న్యాయం చేయలేదు అని ఆవేదన వ్యక్తం చేస్తూ పార్టీని వీడి తాను ఎమ్మెల్యేగా నామినేషన్ వేస్తానంటూ ఈ విషయంపై భువనగిరిలో మీడియా సమావేశం ఏర్పాటు చేస్తున్న విలేకరులు రావాలని సమాచారం అందించారు. దీప్తి హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి మీడియా జర్నలిస్టు హాజరు కాగా కొనపురి కవిత తన అనుచరులతో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే తన అనుచరులతో విలేకరుల సమావేశానికి విచ్చేసి ఆమెతో కొద్దిసేపు ఏకాంతంగా మాట్లాడారు. అనంతరం కవిత ఎమ్మెల్యేతో కలిసి మీడియా సమావేశంలో తాను పార్టీని వీడడం లేదు ఉపసంహరించుకుంటున్నానని ప్రకటించారు. ప్రభుత్వం వచ్చిన అనంతరం తనకు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇప్పిస్తామని, తగిన న్యాయం గౌరవం కల్పిస్తామని ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు విరమించుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం ఏర్పడే ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమే అయినందున కార్పొరేషన్ చైర్మన్ పదవి కేటీఆర్ ద్వారా ఇస్తానని మీడియా ముఖంగా ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి కొనపురి కవితకు హామీ ఇచ్చారు. గత పది రోజులుగా కోనపురి కవిత చుట్టూ తిరుగుతున్న రాజకీయ రాజీనామా డ్రామాకు కార్పొరేషన్ చైర్మన్ పదవి హామీతో ఫుల్ స్టాప్ పడింది.

## రాజాపేటలో బీఆర్ఎస్ కళాబృందం ప్రదర్శన



రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోరుతూ కళాబృందం ప్రదర్శన నిర్వహించారు. ప్రత్యేక వాహనంలో మహాత్మా గాంధీ కూడలి వద్ద ఈ కార్యక్రమం సాగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎన్నికల మేనిఫెస్టో ఆలేరు నియోజకవర్గంలో గొంగిడి సునీత చేపట్టిన కార్యక్రమాలతో పాటల రూపంలో కళాకారుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల, పట్టణ బీఆర్ఎస్ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## రైతుల మద్దతు కోరుతున్న స్వతంత్ర అభ్యర్థి



భువనగిరి ప్రభాతవార్త: ట్రిబుల్ ఆర్ రింగ్ రోడ్డులో భూములు కోల్పోయిన రైతులను మద్దతు ఇవ్వాలని కోరుతూ స్వతంత్ర అభ్యర్థి అవిశెట్టి ప్రచారం నిర్వహించారు. రైతుల ఇంటికి వెళ్లి మద్దతు ఇవ్వాలని, ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. రైతులు సామల రవీందర్, పల్లెల యాదగిరి కలిసి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట రైతులు బొజ్జ శివప్రసాద్, బొజ్జ ధర్మేష, ముద్దం ఉపేందర్ తదితరులు ఉన్నారు.

యాదాద్రి భువనగిరి వార్త

## ఉత్తమ సాహిత్య పురస్కారం అందుకున్న మెరుగు మల్లేశం



ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా కేంద్రంలో భవాని సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కవి సమ్మేళనంలో ఉత్తమ సాహిత్య పురస్కారం రహీం ఖాన్ పేట గ్రామానికి చెందిన సహజ కవి మెరుగు మల్లేశం అందుకున్నారు. మల్లేశంకి స్వర్ణ కంకణం, జ్ఞాపిక, ప్రశంస పత్రం, శాలువాతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జానపద అకాడమి తొలి అధ్యక్షుడు పొట్లూరి హరికృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భవానీ సాహిత్య వేదిక అధ్యక్షుడు వైరగ్యం ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఇంటింటికి బిజెపి ప్రచార కార్యక్రమం



తుర్కపల్లి ప్రభాతవార్త: తుర్కపల్లి మండల కేంద్రంతోపాటు వీరారెడ్డిపల్లి, మల్కాపూర్, కొండాపూర్, పల్లెపహాడ్ గ్రామాల్లో ఆలేరు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పడాల శ్రీనివాసును గెలిపించాలని కోరుతూ ఇంటింటికి బిజెపి ప్రచార కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీ నారాయణ గౌడ్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్, సీనియర్ నాయకుడు పడాల చంద్రం, ఆకుల రమేష్, ఆకుల సైదులు, బోరెడ్డి పురుషోత్తం రెడ్డి, పడాల లక్ష్మీకాంత్, జక్కుల వెంకటేష్, మేకల శ్రీనివాస్. గొనె కృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాదరి గెలుపుకోసం గడప గడపకు ప్రచారం



మోత్కూరు ప్రభాతవార్త: తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా మూడోసారి గెలుపుకు హ్యాట్రిక్ విజయం సాధించాలని కోరుతూ సోమవారం మోత్కూరు మున్సిపాలిటీ 9వార్డులోని అంగడి బజార్లో బిఆర్ఎస్ నాయకులు గడప గడపకు ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అభివృద్ధిని తెలియవరుస్తూ కిశోర్ కుమార్‌కు హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా సభ్యులు జంగ శ్రీను, గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి, వార్డు కన్వీనర్ అవిశెట్టి స్వామి, బిఆర్ఎస్ కార్మిక విభాగం మోత్కూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ సతీష్, బిఆర్ఎస్ యూత్ నాయకులు పురుగుల రమేష్, అన్నందాసు రామలింగం, చొల్లేటి నరేష్, అవిశెట్టి కొమురయ్య, అవిశెట్టి వెంకన్న, ఎడ్ల కొండల్, ఆరే జహంగీర్, కొప్పుల మధుకర్ రెడ్డి, అవిశెట్టి అంజయ్య, బండారపు చిన మల్లయ్య, మల్లెబోయిన నరేందర్, స్వామి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలి

## ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మేళ్ళచెరువు నవంబర్ 6 ప్రభాతవార్త

మేళ్ళచెరువుతోపాటు పలు గ్రామాలలో సోమవారం జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాలలో పార్లమెంట్ సభ్యుడు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లా డుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను ప్రతి గ్రామంలో, ప్రతి వాడలో ఇంటింటికి ప్రచారం చేయాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలంతా ఐకమ త్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి 100మంది ఓటర్లకు ఒక సమన్వయకర్తను ఏర్పాటు చేయాలని, ప్రతి 100 ఓటర్లకు వాట్సప్ గ్రూప్‌లు ఏర్పాటుచేసి విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎని ్నకల్లో అధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుస్తారని, రా ష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏరా ్పటు చేయటం ఖాయమని, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో తాను భారీ మెజారీ ్టతో గెలుస్తానని అనా ్నరు. రైతుబంధు పథకం, ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాల గురించి తాను ఎక్కడా ఎప్పుడు వ్యతిరేకంగా మాట్లాడలేదని అన్నారు.



కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణ లో పం, నాణ్యత లోపంతో కుంగిపోవడం చాలా బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశాల్లో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, ఎంపిటిసి శాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, ఎరగాని నాగన్నగౌడ్, శెట్టి రామచంద్రరావు, కాకునూరి భాస్కర్‌రెడ్డి, గజ్జల శంకరరెడ్డి, త్రిపురం నర్సింహారెడ్డి, ఇరిగెల రామకృష్ణారెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్నివర్గాలకు న్యాయం

## కాంగ్రెస్ హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 6 ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన 7వ వార్డు కౌన్సిలర్ వేముల వరలక్ష్మి నాగరాజు ఆధ్వర్యంలో 50 కుటుంబాలు, 27వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ బెల్లంకొండ శ్రీనివాస్, 14వవార్డుకు చెందిన దగ్గుపాటి బాబూరావుతోపాటు పలువురు నాయకులు ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపి ఉత్తమ్ మాటా ్లడుతూ హుజూర్‌నగర్‌లో దోపిడి, నియంతృత్వ పాలన కొనసాగుతుందన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ఆ నాయకుడు ఓడిపోయికాం గ్రెస్ పాలన ప్రారంభమవుతుందన్నారు. పోలీసులు, గూండాలతో కాం గ్రెస్ కార్యకర్తలను భయపెట్టినా ప్రతి ఒక ్కరికి కాంగ్రెస్ అధికారంలోకి రాగానేసరైన సమాధానం చెపుతామన్నారు. పార్టీలో చేరిన వారికి ప్రతి ఒక్కరికి



ప్రాధాన్యత కలి ్పస్తామన్నారు. అనంతరం పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాకపి ్ప పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, అమరబోయిన సతీష్, గాయత్రి భాస్కర్, తన్నీరు మల్లికార్జున్, బాచిమంచి గిరిబాబు, ఎడ్ల విజయ్, కడియాల రామకృష్ణ, కుక్కడపు మహేష్, సైదామేస్త్రీ, తేజావత్ సైదులునాయక్, సులువ చంద్రశేఖర్, వేముల చందు, వల్లపుదాసు కృష్ణ, శెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 6 ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నాయకులు, కార ్యకర్తలు గడప గడపకు తీసుకు వెళ్లాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలో జరిగిన నియోజకవర్గస్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాటా ్లడారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధిపథంలో నడిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నా నన్నారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేసి హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. పార్టీలో కొత్త పాత తేడా లేకుండా అందరినీ సమానంగా చూసే పార్టీ బిఆర్ఎస్ పారీ ్ట అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్‌విజయం సాధించడం ఖాయమన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక ్కరు తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అదేవిధంగా పట్టణంలోని 17వ వార్డు పాత గ్రామపంచాయితీ పక్కన గల రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి పాల్గొని ఓటు వేయాలని కోరారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మిర్యాలగూడ రోడ్డులో ఉన్న వేర్‌హౌస్ గోడౌన్‌లో హుజూర్‌నగర్ నియోజకవర్గ కార్మిక విభాగం అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్ ఆధ్వర్యంలో వేర్‌హౌస్ కార్మికులు, కెసిఆర్ మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు అభివృద్ధి జరుగుతుందని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సమావేశంలో పాల్గొన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, నర్సింగ్ వెంకటేశ్వర్లు, రామయ్య, వేముల శేఖర్‌రెడ్డి, మన్నెం శ్రీనివాసరెడ్డి, అన్నెం శౌరెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, జోగు రవీందర్‌రెడ్డి, దొడ్డా నరసింహారావు, బెల్లంకొండ అమర్, దొండపాటి అప్పిరెడ్డి, షఫీ, ఇమ్రాన్, వేములూరి రంగాచారి, నగేష్‌రాథోడ్, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులుగా ఎస్‌కె.ముస్తఫా, హుస్సేన్

హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 6 ప్రభాతవార్త

ఎన్ఎస్‌యుఐ హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన షేక్ ముస్తఫాను హుజూర్‌నగర్ పట్టణ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షునిగా అలాగే చింతలపాలెం మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షునిగా హుస్సేన్‌లను నియమిస్తూ సోమవారం ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం చేయాలన్నారు. ఈ సందర్భంగా ముస్తఫా, హుస్సేన్‌లు మాట్లాడుతూ తమ నియామకాని కి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, అమరబోయిన సతీష్, ఎడ్ల విజయ్, భాస్కర్, పలు వురు నాయకులు పాల్గొన్నారు.



# సంపాదనకై రాలే సేవకై వచ్చా

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 6 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ ఎన్నికల్లో ప్రజాసేవకై వచ్చాను కానీ సంపాదించుకోవడానికి రాలేదని ఆల్ ఇండియ ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పిలు ్లట్ల రఘు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ మున్సిపాలీ ్టలో గడప గడపకు వెళ్లి ఓటర్లను కలిసి మద్దతు తెలపాలని కోరారు. నియో జకవర్గ బిసి బిడ్డగా ప్రజ లకు అందుబాటులో ఉండి మీకోసం పని చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే నియోజకవర ్గంలో పేదలకు పక్కా గృహాలు మంజూరు చేయిస్తానన్నారు. గతంలో ఇక్కడ పని చేసిన నాయకులు సంపాదన కోసం వచ్చారే కానీ సమస్యలు వారికి పట్టవని తెలిపారు. సింహం గుర్తుపై పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ప్రచారంలో నాయకులు శివారెడ్డి, సాయి, కుక్కల వెంకన్న, మర్ల శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.






# స్వయంభు సన్నిధిన ఘనంగా రుద్రాభిషేకములు

మేళ్ళచెరువు నవంబర్ 6 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస ్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాసపూర్వక రుద్రాభిషేక ములు, శివసహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, నమక చమకములు, కుంకుమార్చనలు, హారతులు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాలల్లో గుజ్జుల కొండారెడ్డి, వర్రా వెంకటరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నరి ్సంహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించాలి

మేళ్ళచెరువు నవంబర్ 6 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువులో సోమవారం విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శరత్ మాకి ్సవిజన్ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి వారిచే నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరం సభలో సంఘ అధ్యక్షులు కర్నాటి లక్ష్మినర్సింహారెడ్డి మాటా ్లడుతూ గ్రామ ప్రజలంతా ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతి నెలలో మొదటి ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తామనా ్నరు. ఈ కార్యక్రమంలో వైద్యులు రవికుమార్, పృద్వి, శ్రీనివాస్, సంఘ బాధ్యులు పసుపులేటి అంజయ్య, నేర్నకంటి బుచ్చయ్య, కాచిరాజు లక్ష్మినరసింహారావు, షేక్‌మస్తాన్, సుగుణమ్మ, ప్రతాప్‌రెడ్డి, పుల్లయ్యతోపాటు ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపిటిసి మంగమ్మ వెంకటరెడ్డి బిఆర్ఎస్‌లో చేరిక

మేళ్ళచెరువు నవంబర్ 6 ప్రభాతవార్త



మండలకే ంద్రమైన మేళ్లచెరువులో సోమవారం జరిగిన బిఆర్ఎస్ సమావేశంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి సమ క్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపిటిసి సోమిరెడ్డి మంగమ్మ వెంకటరెడ్డితోపాటు 10 కుటుంబాలు బిఆర్ఎస్‌పారీ ్టలో చేరారు. పార్టీలో చేరిన మంగమ్మవెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సైదిరెడ్డి, నర్సింహరెడ్డి, రాముడు, వెంకన్న, జనార్ధన్‌రావు, భూపతి, సరస్వతి, భూమయ్య, ఆదెమ్మలకు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువాలను కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో ప్రతి కుటుం బానికి మేలు జరిగిందని, ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాల గురించి నాయకులకు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర ్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ముడెం రామలింగారెడ్డి, బోగాల బాల వెంకటరెడ్డి, వర్రా వెంకటరెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# తుంగతుర్తి గడ్డమీద హ్యాట్రిక్ విజయం గాదరిదే

*నూతనకల్, నవంబర్ 6, (ప్రభాతవార్త):*

9 సంవత్సరాల్లో తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌ను మూడోసారి ఈ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించడం ఖాయమని పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గత పాలకుల నిర్లక్ష్యం వలన తుంగతుర్తి ప్రాంతం విద్యా వైద్యం రవాణా వ్యవసాయ రంగంలో వెనుకబడడమే కాకుండా కక్షలు తో ఈ ప్రాంతం రక్తపు టేరులను పరించిన చరిత్ర గత ప్రభుత్వాలదని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికై తుంగతుర్తి నియోజకవర్గంలో రవాణా పరంగా నకిరేకల్ నుండి తానంచర్ల నేషనల్ హైవే తో పాటు అనేక రోడ్లతో పాటు గ్రామాల్లో సీసీ రోడ్డును వేయించి, అనేక బ్రిడ్జిలను చెక్ డాంలను నిర్మించడమే కాకుండా వైద్యరంగంలో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి తీసుకురావడంతో పాటు ప్రతి గ్రామంలో పల్లె దావకానాలు ఏర్పాటు చేశారన్నారు. విద్యాపరంగా బీసీ గురుకులాలు మైనార్టీ గురుకులాలు ఎస్సీ గురుకులాలు, ప్రభుత్వ పాఠశాల మన ఊరు మనబడి కార్యక్రమంలో బాగంగా అభివృద్ధి చేశారన్నారు. బీడు బడ్డ భూముల్లో కరువు ప్రాంతంగా





ఉన్న తుంగతుర్తికి కాళేశ్వరం జలాలు తీసుకొచ్చి రెండు పంటలు సాగునీరు అందించి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత గాదర్ కిషోర్‌కుమార్‌కే దక్కుతుందని అన్నారు. నియోజకవర్గం అనేక రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నటువంటి యువ నాయకుడు ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ తుంగతుర్తి ప్రాంత ప్రజలు మరోమారు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని తుంగతుర్తిని అభివృద్ధి చేసింది నిజం కాబట్టి నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించడం ఖాయమని అన్నారు.

## ప్రచారాన్ని విజయవంతం చేయండి

*నూతనకల్, నవంబర్ 6, (ప్రభాతవార్త):*



ఈ నెల 8న జరుగు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంకేపల్లి గ్రామ పంచాయితీలో జరుగు ఎమ్మెల్యే డా. గాదరి కిషోర్‌కుమార్ ప్రచారం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రచారాన్ని విజయవంతం చేయాలని ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్యయాదవ్, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, ఎంపీపీ బురెడ్డి కళావతి సంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమల, బత్తుల సాయిలుగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రావు, సర్పంచులు మాతంగి సోమనర్సమ్మ అధ్యక్షులు కుంట మోంరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ మట్టపల్లి గంగయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు యూత్ అధ్యక్షులు బద్దం ప్రశాంత్, బీఆర్ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలుపుతోనే తెలంగాణ సుభిక్షం

*ఆలేరు, నవంబర్ 6, (ప్రభాతవార్త):*

బీఆర్ఎస్ పార్టీని గెలిపించి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయడం ద్వారానే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం రోజున ఆలేరు మండల కేంద్రంలో కందిగడ్డ తండా, మందనపల్లి, శారజీపేట, కొల్లూరు, గొలనుకొండ, మంత్రపురి పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టంగుటూరు గ్రామంలో ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు మంగళ హారతులతో, మహిళలు కోలాటలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ గెలుపుతోనే తెలంగాణ ఆర్థికంగా బలోపేతం అవుతుందని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ముందుకు వస్తుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు పేదలందరూ అనుభవిస్తున్నారని



తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్, మహిళా మండల అధ్యక్షులు కసాగాల అనసూయ, శారజీపేట సర్పంచ్ బండ పద్మ పర్వతాలు, గ్రామశాఖ అధ్యక్షులు బండ మహేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మామిడాల భాను, మండల అధ్యక్షులు ఐలి కృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ బైరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన

*మోతె, నవంబర్ 6, (ప్రభాతవార్త):*



విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కోసం పాఠశాలలో ఎన్నికలు నిర్వహించినట్లు కరస్పాండెంట్ జానీమియా, పాఠశాల డీన్ మహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర విద్యానిలయం పాఠశాల విద్యార్థులకు ఎన్నికలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో చైతన్యం రావడం కొరకు, రాజకీయాల పట్ల ఆసక్తి పెంచేందుకు దేశంలో ఎన్నికలు ఏ విధంగా నిర్వహిస్తారో విద్యార్థులలో అవగాహన కల్పించేందుకు పాఠశాలలో ప్రతి సంవత్సరం ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఎన్నికల ఫలితాలను ప్రకటించి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఎన్నికల నిర్వహణ పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సఫియా, డైరెక్టర్ సైదామియా, ఇంచార్జిలు జలాల్, చాంద్ పాషా, నర్సయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బుడిగె శ్రీనివాసులుకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఏరియా అవార్డు

*శాలిగౌరారం 06 (ప్రభాతవార్త)*

శాలిగౌరారం మండల లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినందుకు గాను ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 320 ఈ, ఇసామి గ్యాట్ అవార్డును అందుకున్నారు. హైదరాబాద్‌లోని కొంపల్లిలో జరిగిన లయన్స్ క్లబ్ గ్యాట్ సమావేశంలో ఇంటర్నేషనల్ పిఐడి ఆర్.సునీల్‌కుమార్, ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు, 320 ఎండి చైర్పర్సన్ తీగల మోహన్‌రావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. 2022-23 సంవత్సరంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా ఉండి పలు స్వచ్ఛంద సేవలతో పాటు, ఆరోగ్య శిబిరాలు, మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ, డెడ్‌బాడీ ఫ్రీజర్, సిమెంట్ బెంచీల ఏర్పాటు



చేయడం, క్లబ్‌లో సభ్యులను పెంచడం కోసం ఎంతో కృషి చేసి అందరి మన్ననలు పొందిన బుడిగె శ్రీనివాసులుకు ఇంటర్నేషనల్ ఏరియా అవార్డు దక్కింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు, పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మారం వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు దునుక వెంకన్న, చామల మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బచ్చు ఆంజనేయులు, కోశాధికారి గుండ్ల రామ్మూర్తి, సభ్యులు పాల్గొన్నారు.

## నాలుగవ రోజు నాల్గవ నామినేషన్

*ఆలేరు, నవంబర్ 6, (ప్రభాతవార్త):*

ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో బాగంగా స్థానిక రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సోమవారం రోజున పెంట రమేస్ బహుజన్ ముక్తి పార్టీ, వైలా శ్రీనివాస్ ఇండిపెండెంట్ అభ్యర్థి, గుజ్జా రామ్‌చంద్రారెడ్డి, ఇండిపెండెంట్ అభ్యర్థి, నుచు శివకుమార్ ఇండియన్ ప్రజా కాంగ్రెస్ అభ్యర్థిలుగా నామినేషన్ల ప్రక్రియ నాల్గవ రోజు నాలుగు నామినేషన్ దాఖలు చేశారు. దాఖలైనట్లు ఎన్నికల రిటైనింగ్ అధికారి వీరారెడ్డి తెలిపారు.




## సంక్షేమ పథకాలు అందాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఓటేయాలి

*నాగారం 06 (ప్రభాతవార్త)*



సంక్షేమ పథకాలు అందరికి అందాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని తుంగతుర్తి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. నాగారం మండల పరిధిలోని పసునూరు, పస్తాల, లక్ష్మాపురం, శాంతినగర్, నాగారం, ఈటూరు, మాచిరెడ్డిపల్లి, వర్ధమానుకోట గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తుంగతుర్తికి తెచ్చి నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా మార్చిన ఘనత కెసిఆర్‌కు దక్కుతుందని అన్నారు. గత 60 సంవత్సరాలు పరిపాలించిన ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధిని పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, పొదిల రమేష్, ఎంపిపి కూరం మణి వెంకన్న, వైస్ ఎంపిపి మణిమాల, సర్పంచ్‌లు సాలయ్య, ఈశ్వరమ్మ, సుధాకర్, నాగులమీరా, స్వప్న, సరిత యాదగిరి, సుధాకర్‌రెడ్డి, శోభ లింగమల్లు, యాదగిరి, ఎల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

*నాగారం 06 (ప్రభాతవార్త)*



నాగారం మండల పోలీస్ స్టేషన్‌ను సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి ప్రజల సమస్యలపై ఇస్తున్న ఫిర్యాదులపై తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లు ఎన్ఫోర్స్‌మెంట్ నిర్వహణ సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా అక్రమ రవాణా వాహనాల తనిఖీ విషయంలో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించాలని సూచించారు. గత ఎన్నికల్లో నేర చరిత్ర కలిగిన వ్యక్తులను బైండోవర్ చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలని పోలీసులను హెచ్చరించారు. సమస్యాత్మక గ్రామాలలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించి ఎన్నికల నిబంధనలు పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆయన వెంట డిఎస్పీ నాగభూషణం, సిఐ శివశంకర్, ఎస్ఐలు సైదులు, అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

# బిజెపిలో చేరికలు



**చండూరు,6నవంబర్,ప్రభాతవార్త:**
మండలంలోని వివిద గ్రామాలనుంచి వివిద పార్టీలకు చెందిన వారు బిజెపిలో చేరారు. నెర్మట గ్రామానికి చెందిన 17మంది యువకులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి అనంతర నరసింహగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం చల్లమల కృష్ణారెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.పార్టీలో చేరినవారిలో ఓర్సు కుమార్, రాజు, బాలరాజు, శ్రీనివాస్, వెంకన్న,శేఖర్, పెద్ద వెంకటయ్య, చిన్న ఎల్లయ్య, వరికుప్పల వెంకన్న,రవి, గంగయ్య,చిన్న నరసింహ, సైదులు, తదితరులు ఉన్నారు. అదేవిదంగా ఇడికుడ గ్రామంనుండి ఐదుగురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. పార్టీలో చేరివారిలో తూల వెంకటేష్, తడకమల్ల మధుసూదన్, నాంపల్లి శేఖర్, రాజు, అనిల్ ఉన్నారు.ఉడతలపల్లి గ్రామంనుండి 20మంది యువకులు దోటి లింగస్వామి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు.వీరలో మన్యం శ్రీను, కట్ట నాగరాజు, మెరుగు అయోధ్య , తోటి పరమేష, కావలి రవి, కావలి శివాజి, దొంతర గొని పరమేష్,కావలి వెంకన్న, కావలి ప్రభాకర్, పులకరం లింగస్వామి, దొంతరగొని రవి, మెరుగు ప్రభాకర్ తదితరులు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కోమటి వీరేశం, జిల్లా నాయకులు కాసాల జనార్ధన్‌రెడ్డి, బొబ్బల మనోహర్‌రెడినడ, పట్టణ ప్రధాన కార్యదర్శి పందుల సత్యం, ముదిగొండ ఆంజనేయులు, పాల్గొన్నారు.




## ముగ్గురు అభ్యర్థుల నామినేషన్

**చండూరు,6నవంబర్,ప్రభాతవార్త:**



మునుగోడు నియోజకవర్గం చండూరు ఆర్ఓ కార్యాలయంలో సోమవారం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి కర్నాటి వెంకటయ్య గౌడ్, కిన్నెర యాదయ్య , స్వతంత్ర అభ్యర్థి నరి స్వామి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు ఆర్వో దామోదర్‌రావు తెలిపారు.

# సౌభాగ్య లక్ష్మి పథకంతో పేదమహిళలకు భరోసా

..భవిష్యత్ భద్రత బిఆర్ఎస్‌తోనే సాధ్యం
... దేవరకొండ పట్టణంలో బిఆర్ఎస్ అభ్యర్థి రవీంద్రకుమార్ సతీమణి శ్యామల ఇంటింటి ప్రచారం
...2,10 వార్డులలో శ్యామల రవీంద్రకుమార్ ప్రచారం

**దేవరకొండ,6నవంబర్,ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేయనున్న సౌభాగ్య లక్ష్మి పథకం పేదమహిళలకు భరోసా ఇస్తుందని బిఆర్ఎస్ అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ సతీమణి రమావత్ శ్యామల రవీంద్రకుమార్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 2,10 వార్డులలో ప్రజా ప్రతినిధులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా ప్రతి నెల రూ.3వేలు ఇవ్వనున్నట్లు ,భవిష్యత్ భద్రత సాధ్యం అని,బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. సిఎం కెసిఆర్ బడుగు బలహీన వర్గాల, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి పెద్ద పీట వేశారన్నారు.బిఆర్ఎస్ అభ్యర్థి రవీంద్రకుమార్‌కు ఓటు వేసి గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలన్నారు .నియోజకవర్గ అభివృద్ధి సిఎం కెసిఆర్ సారధ్యంలో అద్భుతంగా చేశామని,



బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని ఈ నెల 30న మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి మరోసారి ఆశీర్వదించి ,అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ రహత్ అలీ, నీల రవి, కౌన్సిలర్ పల్లెపు మల్లీశ్వరి అశోక్, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, పొట్ట మురళి, కౌన్సిలర్లు చెన్నయ్య, మూడవత్ జయప్రకాష్ నారాయణ, జయలక్ష్మి, పొట్ట మధు ,సీతారాం,ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి పురోహిత సంఘం నూతన ఎన్నికలు

**చండూరు,6నవంబర్,ప్రభాతవార్త:**



నల్లగొండ జిల్లా పద్మశాలి బ్రాహ్మణ పురోహిత సంఘం నూతన ఎన్నికలు సోమవారం చండూరులోని ఐటిపాముల రాజలింగం ఇంటి ఆవరణలో జరిగాయి. ముఖ్య సలహాదారులుగా ఐటిపాముల రాజలింగం, గౌరవాధ్యక్షులుగా మనస తిరుపతయ్య, ఉపాధ్యక్షులుగా తిరందాసు రామలింగం, భావనల కొండయ్య, ప్రధాన కార్యదర్శిగా చెరుపల్లి శ్రీనివాసులు, కోశాధికారిగా చిలుకూరి శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శిగా పున్న గణేష్, సభ్యులుగా గుర్రం శేఖర్, బొల్ల వెంకటేష్‌లు ఎన్నికయ్యారు. కార్యక్రమం ముఖ్య అతిథిగా విచ్చేసిన గంజి ముత్యాలు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఏకగ్రీవంగా ప్రమాణ స్వీకారం చేశారు.

## బిఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



**చిట్యాల,నవంబర్ 06, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపు కోసం పార్టీ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ప్రభుత్వము అమలు చేసిన సంక్షేమ పథకాలపై వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మార్కెట్ కమిటి ఛైర్మన్ జడల ఆది మల్లయ్య యాదవ్, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ మెండే సైదులు,మున్సిపల్ వైస్ ఛైర్మన్ కూరేళ్ల లింగస్వామి, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య,పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య గౌడ్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, గోధుమగడ్డ జలందర్‌రెడ్డి, జమాండ్ల శ్రీనివాసరెడ్డి, షీలా సత్యనారాయణ, జగిని బిక్షం రెడ్డి, పందిరి రమేష్, ఇమ్మడి వెంకన్న, కోనేటి ఎల్లయ్య, గుండెబోయిన సైదులు, కొల్లోజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గడప గడపకు ప్రచారాన్ని చేపట్టిన బిజెపి నల్లగొండ అభ్యర్థి మాదగాని శ్రీనివాస్‌గౌడ్ సతీమణి విజయలక్ష్మి

**తిప్పర్తి, నవంబర్ 06, ప్రభాతవార్త:** నల్లగొండ పట్టణ 26వ వార్డులో అక్కచెల్మ,శ్రీనగర్‌కాలనీ, మైసమ్మ గుడి దగ్గర గడప గడపకు వెళ్ళి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించిన నల్లగొండ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి



మాదగాని శ్రీనివాస్‌గౌడ్ సతీమణి మాదగాని విజయలక్ష్మి కోరారు. ఈకార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి రావిళ్ళకాశమ్మ,పట్టణ అధ్యక్షురాలు నేవర్స్ నీరజ, భవాని,ప్రసన్న, హైమావతి, తార, కవిత, స్వాతి, రాజేశ్వరి, పట్టణప్రధాన కార్యదర్శి ఆవుల మధు, అక్కినేపల్లి బలరాం, దాసరి ఈశ్వర్, గుండెబోయిన శేఖర్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

### బిఆర్ఎస్‌కు పలువురు నాయకుల రాజీనామా

**నార్కట్‌పల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త**



నియోజకవర్గంలో కోమటిరెడ్డి హవా కొనసాగుతుంది.బిఆర్ఎస్ సహా వివిధ పార్టీలకు చెందిన నాయకులు గతంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభిమానులు ఒక్కొక్కరిగా ఆయా పార్టీలను వీడుతూ కాంగ్రెస్‌లో చేరుతున్నారు.నార్కట్‌పల్లి మండల బిఆర్ఎస్ కు భారీ షాక్‌ను ఇస్తూ ఆ పార్టీకి చెందిన కొందరు నాయకులు సోమవారం నల్లగొండలో కోమటిరెడ్డి నివాసంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.మాజి ఎంపిటిసి ,శివాలయం చైర్మన్ గౌడ్ సంఘం ఉపాధ్యక్షుడు పుల్లెంల శ్రీనివాస్ గౌడ్, సామ కొండల్ రెడ్డి, అరికెట్ల సాంబశివరావు, వల్కి శంకర్, గూడెల మల్లేష్, గిరి, తొలుసూరి నర్సింహ్మాలతో పాటు 50 మంది నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆమ్వానించి కాంఁగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రతి ఒక్కరిక పార్టీ అమలు చేయబోయే ఆరు గ్యారంటీలపై అవగాహన కల్పించాలని అన్నారు.కార్యక్రమంలో మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, ఎంపిటిసి ఐతరాజు యాదయ్య, వేముల నర్సింహ్మా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోటే సాధ్యం

–నాగభూషణం

**చింతపల్లి ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ గెలుపుతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, చింతపల్లి మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం అన్నారు. చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నుండి 100 మంది యువకులు ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. అనంతరం వారికి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొండూరు పవన్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో అభివృద్ధి శూన్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నేనవత్ బాలు నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హరిలాల్ నాయక్, కాసారపు శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమీషన్లకోసమే కాళేశ్వరం కట్టిన కెసిఆర్ : ఎంపి ఉత్తమ్

### కెసిఆర్ అవినీతికి పరాకాష్ట మూడేండ్లలో కుంగిన మేడిగడ్డ

### 30 రోజుల్లో అధికారంలోకి కాంగ్రెస్



**గరిడేపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త :** కమీషన్లకు కక్కుర్తిపడి కెసిఆర్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. గరిడేప ల్లిలో సోమవారం జరిగిన కాంగ్రెస్‌పార్టీ సమీక్షాసమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మూడు సంవత్సరాలకే కుంగిన మేడిగడ్డ కెసిఆర్ ప్రభుత్వం చేస్తున్న అవినీతికి, దోపిడికి నిదర్శనంగా నిలిచిందన్నారు. ఒక్క ఎకరానికి నీళ్లు అందించక ముందే లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు కుంగిందంటే ఎంత అవినీతి జరిగిందో తెలుస్తుందన్నారు. తెలంగాణ ప్రజల జీవితాన్ని తాకట్టుపెట్టి లక్ష కోట్ల ప్ర జాధనాన్ని దోచుకున్నారని తెలిపారు. 60 ఏండ్ల క్రితం కట్టిన సాగర్ ప్రాజెక్టు ఈప్రాంత ప్రజలకు లక్షల ఎకరాలకు నీరందిస్తుండగా, ఎన్నో ప్రకృతి వైపరిత్యాలు వచ్చిన తట్టుకుని నిలబడిన విషయం కళ్లముందు కనిపిస్తుండగా మూడెండ్ల కింద కట్టిన మేడిగడ్డ ఎలాంటి ప్రకృతి వైపరిత్యాలు రాకున్నప్పటికి కుంగిపోయి కూలిపోయే పరిస్థితి వచ్చిందంటే ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ప్రాజెక్టుల పే రుతో దోపిడి చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వం సాగర్ ప్రాజెక్టుపై మాట్లాడుతుండటం సిగ్గుచేటన్నారు. సాగర్, శ్రీశైలం, పోచంపాడు, శ్రీరాం సాగర్, నిజాం సాగర్ లాంటి ప్రాజెక్టులు నిర్మించిన నాటి నుంచి నేటివరకు లక్షల ఎకరాలకు సాగునీరందించి ఆయా ప్రాంతాలను స స్యశ్యామలం చేయటమే కాకుండ చెక్కుచెదరకుండ ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నుంచి హుజుర్‌నగర్ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే సైదిరెడ్డి వరకు ఎంతమేరకు అందితే అంతవరకు దోచుకోవటం దాచుకోవటం చేస్తున్నారని ఆరోపించారు. హుజుర్‌నగర్ నియోజకవర్గంలో పోలీసుల వెనుక దాక్కొని ఎమ్మెల్యే సైదిరెడ్డి రాజకీయం చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో దౌర్జన్యంతో దోపిడి పాలన సాగి స్తున్నారని తెలిపారు. భూకబ్జాలు చేసిన ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఏ ఒక్క వాపారస్తులను వదిలిపెట్టటంలేదన్నారు. ప్రతి వైన్ షాపు నుంచి 4లక్షల రూపాయలు లంచం తీసుకున్నారని ఈవిషయాన్ని వైన్స్ దుకాణాల నిర్వాహకులే నాతో చెప్పారని తెలిపారు. దీంతో పాటు మిల్లర్స్ వద్ద నుంచి కూడా 5కోట్లు లంచం తీసుకున్నారని ఇదంతా ఆన్‌రికార్డుగా చెబుతున్నాని తెలిపారు. దళితులకు, గిరిజనులకు మూడెకరాల భూమి పంపిణి చేయని ఎమ్మెల్యే 300 ఎకరాల భూమిని అక్రమంగా సంపాదించారని, పేదలకు డబుల్ బెడ్ రూంలు ఇచ్చే మాట దేవుడెరుగు కాని ఆయన మాత్రం ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచి కోట్ల విలువ చేసే అతి పెద్ద భవంతి నిర్మిం చిన విషయాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. హుజుర్‌నగర్ నుంచి నాతో పాటు అనేక మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజాపాలన సాగించారని కాని ఎమ్మెల్యే సైదిరెడ్డి మాత్రం అహంకారంతో దోపిడి,దౌర్జన్యంతో పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. పోలీసులను ఉపయోగించి ప్రతి ఒక్కరిని వేదించడం అనేక మందిపై కేసులు పెట్టించి జైళ్లకు పంపిస్తు న్నారని అధికారపార్టీ అండ చూసుకుని అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్న అధికారలందరికి వడ్డీతో సహ సమాధానం చెబుతామని ఆయన హెచ్చరించారు. 30 ఏండ్ల రాజకీయ జీవితంలో మచ్చలేని రాజకీయం చేసి పార్టీ నాయకుల, కార్యకర్తల గౌరవాన్ని నిలబెట్టామని తెలిపారు. ఈనెల రోజులు నాయకులు, కార్యకర్తలు కంటికి కునుకులేకుండా కష్టపడి పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఆరు గ్యారంటీ స్కీంకు సంబంధించిన కార్డును పార్టీ సమన్వయకర్తలు మూడురోజుల్లో మండలంలోని ప్రతి తలుపు తట్టి అందించాలని కోరారు. ప్రతి ఇంటిలో కార్డు ద్వారా వివరాలను సేకరించి అందించాలని ఆయన కోరారు. నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర నాయకులు అన్నపురెడ్డి అప్పిరెడ్డి, చక్రదర్, అధికార ప్రతినిధి పయిడిమ ర్రి రంగనాథ్, మాజి జడ్‌పిటిసిలు బచ్చలకూరి మట్టయ్య, పెండెం శ్రీనివాస్‌గౌడ్, ఎంపిపి పెండెం సుజాత, పార్టీ వర్కింగ్ ప్రెసెడెంట్లు మూలగుండ్ల సీతారాంరెడ్డి, గుండు రామాంజిగౌడ్, కటకం రమేష్, సుందరి నాగేశ్వరరావు, జుట్టుకొండ సత్యనారాయణ, చాంద్‌మియా, పరమేశ్, సందీప్, ఆరె కృష్ణారడ్డి,బండా నర్సిరెడ్డి, శివనాయక్, విజయలక్ష్మితో పాటు పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరు లు పాల్గొన్నారు.



# యాదాద్రీశుని సేవలో త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని సోమవారం త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థాన ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా అంతరాలయ చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి శ్రీస్వామి వారి ప్రసాదాలను అందజేశారు.





# కన్న పేగు కనికరించలేదు

### బతికి ఉండగానే..స్మశానవాటికలో వదిలేసిన కొడుకు

### చేరదీసిన సర్పంచ్ రామచంద్రునాయక్



**మిర్యాలగూడ, నవంబర్ 6 ప్రభాతవార్త :** మానవత్వం మంటకలిసిన వేళ..సభ్య సమాజమే తలదించుకునేలా మానవత్వానికి మచ్చగా దిగజారిన కుటుంబ బందాలకు గుర్తుగా మారిన హృదయ విధారకంగా పండుటా కులాంటి కన్నతల్లిని బతికి ఉండగానే చేతులు విరిచి స్మశానవాటికలో వదిలేసిన సంఘటన ఆదివారం రాత్రి వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్లితే..ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం గామాలపాడ్ గ్రామానికి చెందిన చింతకాయల వెంకటరత్తమ్మ(70) అనే వృద్ధురాలికి కుమారుడు చింతకాయల వెంకటేశ్వర్లు, కుమార్తెలున్నారు. వృద్ధురాలైన తల్లి వెంకటరత్తమ్మ పోషణ భారం బరువై ఆమెను ఎలాగైనా వదిలించుకువాలనే దుర్బుద్ధితో వెంకటేశ్వర్లు తమ భార్య తరుచు వృద్ధురాలితో గొడవ పడుతుండే వారు. అదే క్రమంలో గత మూడు రోజుల క్రితం ఆమెతో ఘర్షణపడిన కొడుకు, కోడలు వృద్ధురాలు అనే కనికరం లేకుండా వెంకటరత్తమ్మ చేతులు విరిచి ఆటోలో తీసుకొచ్చి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని వాటర్‌ట్యాంక్‌తండా గ్రామపంచాయతీ స్మశానవాటికలో వదిలేశారు. మొక్కలకు నీళ్లపోసే క్రమంలో గ్రామపంచాయతీ కార్మికుడు రవి నిస్సహాయస్థితిలో ఉన్న వృద్ధురాలిని గమనించి సర్పంచ్ రామచంద్రునాయక్‌కు సమాచారం అందించారు. దీంతో ఆమె వద్దకు చేరుకున్న సర్పంచ్ తీవ్ర అనారోగ్యంతో ఉన్న అమెకు సపర్యలు చేసి అధికారులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న గ్రామీణ ఎస్‌ఐ దోరేపల్లి నర్సింహులు వృద్ధురాలిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు. అనంతరం దాచేపల్లి పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించి బాధితురాలి కుమారుని అదుపులోకి తీసుకొని సంఘటన స్థలానికి తీసుకొచ్చి వృద్ధురాలిని అప్పగించినట్లు తెలిపారు.

### వృద్ధురాలిని పరామర్శించిన జిల్లా సంక్షేమాధికారిణి:



ఆంధ్రాప్రాంతానికి చెందిన వృద్ధురాలు చింతకాయల వెంకటరత్తమ్మను తెలంగాణలోని నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం వాటర్‌ట్యాంక్‌తండా స్మశానవాటికలో నిస్సహాయంగా వదిలేసిన ఘటన మహిళా శిశు వికలాంగుల, వయోవృద్ధుల ట్రోల్‌ఫ్రీ నెంబర్‌కు అందిన సమాచారం మేరకు జిల్లా సంక్షేమాధికారిణి కె.వి.కృష్ణవేణి ఆదేశాల మేరకు క్షేత్ర బాధ్యతాధికారి మునగాల నాగిరెడ్డి వృద్ధురాలు చికిత్స పొందుతున్న మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి వెళ్లి ఆమె అరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఆమె తీవ్రమైన మధుమేహం, రక్తపోటు, మూర్ఛ రోగాలతో బాధపడుతున్నందున మెరుగైన చికిత్సలు అందించాలని వైద్యులను కోరారు. అనంతరం స్థానిక పోలీసులతో కలిసి ఆమె ఆధార్‌కార్డు ఆధారంగా బాధితురాలి కొడుకు వెంకటేశ్వర్లును పిలిచి ఎఎస్‌ఐ ఉమాపతి సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి ఇరు రాష్ట్రాల పోలీసుల సమక్షంలో కొడుకు తల్లి వెంకటరత్తమ్మను అప్పగించారు. ఆయన వెంట అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు శ్రీకాంత్, సునీల్, సర్పంచ్ శంకర్‌లున్నారు.

### నా కొడుకు, కోడలు చంపేస్తారూ..నేను వెళ్లనూ..

నను తిరిగి ఇంటికి పంపించవద్దు..వెళ్లితే కొడుకు, కోడలు చంపుతారంటూ వృద్ధులు అక్రందన వ్యక్తం చేయడంతో గ్రామస్తులందరూ అమె దయనీయపరిస్థితికి కన్నీటిపర్యంతమయ్యారు.

### ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ:

ఈ సంఘటనపై సమాచారం తెలుసుకున్న ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నలమోతు సిద్ధార్థ మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి చేరుకొని వృద్ధురాలికి మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యులను కోరారు. అమెను స్వగ్రామానికి తరలించేందుకు రూ.5వేల అర్థిక సహాయాన్ని అందజేశారు.

